# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030, 27624031

# దెబోరా స్వరం

సంపుటి : 9 సంచిక : 6 నవంబరు - డిసెంబరు 2016 విడి ప్రతి వెల రూ. 5/-


క్రిస్మస్ సందేశము

## యేసు ప్రభువు - లోకరక్షకుడు



జాయ్ చెరియన్

**సంపాదకురాలి కలమునుండి...**

'దెబోరాస్వరం' పాఠకులకందరికి క్రీస్తు నామములో క్రిస్మస్ శుభములు.

యేసు ప్రభువు లోకరక్షకుడు. ప్రజలను వారి పాపములనుండి విడిపించడానికి నశించినదానిని వెదకి రక్షించడానికి మనుష్యకుమారుడుగా వచ్చాడు. పాపి తన పాపములోనే నశించడము దేవుని చిత్తము కాదు. ప్రతి ఒక్కరు రక్షింప బడవలెనని దేవుని సంకల్పమైయున్నది. ఎంత ఘోర పాపాత్ములనైనా ప్రభువు రక్షించగలడు. తన రక్తముతో కడిగి పరిశుద్ధులుగా చేసి తన సేవలోకూడ వాడుకోగలడు. ఈ కార్యము యు.పి.ఎఫ్.లో అక్షరాలా జరుగుతున్నది. అందునుబట్టి దేవుని స్తుతిస్తున్నాను. దేవుని నామము మహిమపరుస్తున్నాను. చాలా మందికి యేసు ప్రభువు ఎందుకు ఈ లోకమునకు వచ్చాడో తెలియదు. పేరుకు క్రైస్తవులేగాని ప్రభువు ఎందుకు వచ్చాడో తెలియదు. క్రిస్మస్ పండుగ అంటే ఎంతో హడావుడి సంతోషము సంబరముతో ఆడంబరముగా జరుపుకుంటారు. క్రొత్తబట్టలు పిండివంటలు ఇంటిని అలంకరించుకోవడము బంధువులను దర్శించడము బహుమతులు గ్రీటింగ్‌కార్డ్స్ ఇచ్చి పుచ్చుకోవడము రుచికరముగా భోజనము చేయడము ఈ లోకరీతిగా ఆనందించడమే క్రిస్మస్ అని భావిస్తారు. అసలు క్రిస్మస్ అంటే అర్థము ఏమిటి? యేసుక్రీస్తు మనుష్యకుమారుడుగా ఈ లోకమునకు ఎందుకు వచ్చాడో తెలిసికొని అర్థవంతముగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలి. **"నశించినదానిని వెదకి రక్షించడానికి యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు. ఆయన ఆ పరలోక భాగ్యము విడిచిపెట్టి నరావతారిగా భువికి అరుదెంచి తండ్రి చిత్తమును సంపూర్ణముగా నెరవేర్చాడు."** మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా తండ్రికి విధేయుడయ్యాడు. సర్వలోక పాపపరిహారార్థము సిలువలో తన ప్రాణమును అర్పించాడు. తన పరిశుద్ధమైన రక్తమును చివరిబొట్టువరకు మనకొరకు ధారపోశాడు. ఏ ఒక్కరూ నశించకూడదని సర్వలోక రక్షణకొరకు సిలువలో తన ప్రాణము పెట్టాడు. ఆయన భూలోకములో జన్మించడానికి కారణమిదియే. పాపులకు రక్షకుడు అవసరము. నశించినదానిని వెదకి రక్షించడానికే మనుష్యకుమారుడు వచ్చాడు. **"నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను."** - లూకా 19:10

లూకా సువార్త 19వ అధ్యాయము 1-10 వచనముల వాక్యభాగము గమనించినట్లయితే జక్కయ్య అనే వ్యక్తిని చూస్తాము. జక్కయ్య అనే పదమునకు పవిత్రుడు, పరిశుద్ధుడు, నీతిమంతుడని అర్థము. ఆయన పేరు మాత్రము ఆలాగుంది గాని ప్రవర్తన చాలా ఘోరముగా ఉంది. పేరు అర్థము చూస్తే పవిత్రుడు నీతిమంతుడని. కానీ చేసే పనులన్నీ అపవిత్రమైన పనులే. అతడు సుంకపు గుత్తదారుడు. మోసగాడు అక్రమస్థుడు. లంచగొండి. ప్రజలను పీడించి వారి దగ్గర దోచుకున్న లంచము డబ్బుతో గొప్ప వాడయ్యాడు. అక్రమముగా అన్యాయముగా ధనమును సంపాదించాడు. చాలా మంది జీవితములు ఈ విధముగానే ఉంటాయి. పేరు మంచి పేరు ఉంటుంది. కాని పేరుకు తగినట్టుగా జీవించరు. జక్కయ్యకూడ ఇలాంటి కోవకు చెందినవాడే. ఇలాంటివాడికి యేసు ప్రభువును చూడాలని ఎందుకో ఆశ కలిగింది.

**"ఆయన సంచరించుచు యెరికో పట్టణములో ప్రవేశించి దానిగుండా పోవుచుండెను. ఇదిగో సుంకపు గుత్తదారుడును ధనవంతుడునైన జక్కయ్య అను పేరుగల ఒకడు యేసు ఎవరోయని చూడగోరెనుగాని, పొట్టివాడైనందున జనులు గుంపుకూడి యుండుటవలన చూడలేకపోయెను. అప్పుడు యేసు ఆ త్రోవను రానైయుండెను. గనుక అతడు ముందుగా పరుగెత్తి, ఆయనను చూచుటకు ఒక మేడి చెట్టెక్కెను."** - లూకా 19:1-4

యేసు ప్రభువు సువార్త ప్రకటిస్తూ సంచరిస్తూ యెరికో పట్టణములో ప్రవేశించి, ఆ మార్గములో రానైయున్నాడని తెలిసి జక్కయ్యకూడ ప్రభువునుగూర్చి విని ఆయనను చూడాలని ఆశించాడు. కాని పొట్టివాడైనందున జనసమూహము గుంపుగా కూడి యున్నందున చూడలేకపోయాడు. యేసు ప్రభువు ఆ త్రోవను రానైయున్నాడని జక్కయ్య ముందుగా పరుగెత్తి మేడిచెట్టు ఎక్కాడు. మేడి చెట్టుగురించి నేను చదివాను మేడిచెట్టు ఎక్కుతూ ఉంటే క్రిందకు జారుతూ ఉంటారట. అంతే కాదు మేడిచెట్టుకు ఎర్రచీమలు ఉంటాయట. జక్కయ్య పొట్టివాడు మరి ఎలాగు ఆ మేడిచెట్టు ఎక్కాడో? ధనవంతుడు అంటే శరీరాకృతి లావుగా ఉండి ప్రశస్తవస్త్రములు ధరించుకొని యున్నాడేమోనని నేననుకుంటున్నాను. కాని అతనిలో ఉన్న బలమైన కోరిక ప్రభువునెలాగైనా చూడాలన్న ఆశ అతనిని ఆ చెట్టు ఎక్కేలాగా చేసింది. ఆశగల ప్రాణమును దేవుడు తృప్తిపరుస్తాడు. తన గుప్పిలి విప్పి ప్రతిజీవి కోరిక తీర్చే దేవుడు. దేవునికి స్తోత్రము! హల్లెలూయ!

**"చెప్ప శక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము." - 2 కొరింథీ 9:15**

**"నీవు నీ గుప్పిలిని విప్పి ప్రతి జీవి కోరికను తృప్తిపరచుచున్నావు."**
– కీర్తన 145:16

జక్కయ్య ధనవంతుడు. ధనముంది కాని సంతృప్తిలేదు. ధనముంది కాని హృదయములో దేవుడు లేడు. యేసు ఎవరో అతనికి తెలియదు. యేసునుగూర్చి విన్నాడు గాని ఎప్పుడూ చూడలేదు. యేసును చూడాలనే కోరిక అతనికి కలిగింది. సుంకపు గుత్తదారుడు, ధనవంతుడు. అతనికి పదవి ఉంది పరపతి ఉంది కాని సంతృప్తిలేదు. లోకరీతిగా ఎన్ని ఉన్నా ఏదో తెలియని అసంతృప్తి. యేసును చూడాలనే ఆశ కాని పొట్టివాడు. పొట్టివాడికి పుట్టెడు బుద్ధులు అనే నానుడి ఉంది. బుద్ధితో లోకరీతిగా ధనమునయితే ఆర్జించాడు కాని దేవుడు ఎవరో తెలియదు. యేసునుగూర్చి విని చూడాలని ప్రభువు ఆ దారిలో రానైయున్నాడని ఎరిగి ముందుగానే పరుగెత్తిపోయి మేడిచెట్టెక్కి కూర్చున్నాడు. యేసును చూడాలని జక్కయ్య ఆశిస్తున్నట్లు ప్రభువుకు ముందుగానే తెలుసు. జగత్తు పునాది వేయబడక మునుపే, తల్లి గర్భములో రూపింపబడక మునుపే ఒక్కొక్కరిని ప్రభువు ఎరిగియున్నాడు. జక్కయ్యా దిగిరా, నేడు నేను నీ యింట ఉండవలసి యున్నదని ప్రభువు జక్కయ్యను పిలిచాడు. ఎంత గొప్ప ప్రభువు, ఎంత ప్రేమామయుడు! జక్కయ్య యేసును చూడగోరాడు. అది ప్రభువు తెలిసికొని జక్కయ్యని పేరు పెట్టి పిలుస్తున్నాడు. తనను ఎవరూ చూడకూడదని చాటుమాటుగా చెట్టుఎక్కి ప్రభువును చూడాలనుకున్నాడు. కాని ప్రభువు జక్కయ్యను చూడటమే కాదు పేరు పెట్టి పిలిచి రక్షించాడు. దేవునికి స్తోత్రము! హల్లెలూయా!

**"యేసు ఆ చోటికి వచ్చినప్పుడు, కన్నులెత్తి చూచి – జక్కయ్యా త్వరగా దిగుము, నేడు నేను నీ యింట నుండవలసియున్నదని అతనితో చెప్పగా, అతడు త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. అందరు అది చూచి – ఈయన పాపియైన మనుష్యునియొద్ద బసచేయ వెళ్లెనని చాల సణుగుకొనిరి. జక్కయ్య నిలువబడి –ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నాను; నేనెవనియొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనినయెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని ప్రభువుతో చెప్పెను. అందుకు యేసు – ఇతడును అబ్రాహాము కుమారుడే; ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను."** – లూకా 19:5-10

జక్కయ్యా త్వరగా దిగుము, నేడు నేను నీ యింట నుండవలసి యున్నదని అతనితో చెప్పగానే జక్కయ్య సంతోషముతో త్వరత్వరగా దిగివచ్చాడు. జక్కయ్య ఆశించినది కొంచెమే. కేవలము ప్రభువును చూడాలనుకున్నాడు కాని ప్రభువు ఆయన ఆశించిన దానికంటే అధికముగా అనుగ్రహించాడు. ఆయన ఇంట నుండగోరుతున్నాడు. జక్కయ్య ఎంతో సంతోషముతో యేసు ప్రభువును తన యింట చేర్చుకున్నాడు. పరిసయ్యులు అది చూచి – ఈయన పాపియైన మనుష్యుని ఇంట్లోకి వెళుతున్నాడని సణుగుతున్నారు. ఏదైనా మంచి కార్యము జరుగుతుంటే లోకము ఎప్పుడూ సణుగుతూనే ఉంటుంది. యేసు ప్రభువు పాపిని ప్రేమించి అతని ఇంట నుండటానికి సిద్ధపడ్డాడు. లోకరీతిగానయితే (రెప్యుటేషన్) పేరు పాడయినవారు పాపాత్ములు అక్రమస్థులైనవారి యింటికి వెళ్లడానికి సేవకులు వెనుకాడతారు. కాని ప్రభువు పాపియైన జక్కయ్యను ప్రేమించి అతనిని రక్షింపగోరి అతని యింటిలోనికి ప్రవేశించాడు. ప్రభువు జక్కయ్య యింటిలో అడుగుపెట్టగానే జక్కయ్య మనస్సు మారిపోయింది. జీవితము మారి పోయింది. ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిస్తాను, నేను ఎవనియొద్దనైనా అన్యాయముగా దేనినైనా తీసికుంటే తిరిగి నాలుగంతలు అతనికి మరల చెల్లిస్తానని చెపుతున్నాడు. ధనవంతుడికి ధనముమీద మక్కువ ఎక్కువ ఉంటుంది. తాను ప్రేమించిన ధనము ఇవ్వడానికి జక్కయ్య వెనుకాడటము లేదు. దురాశపరుడు, అందరి డబ్బులు దోచుకొనేవాడు ఇప్పుడు ఇచ్చేవాడుగా పంచిపెట్టేవాడిగా మారిపోయాడు. యేసుక్రీస్తును ప్రభువా, అని సంబోధిస్తున్నాడు. ప్రభువు అన్నింటిమీద ఆధిపత్యము గలవాడని గ్రహించాడు. యేసు ప్రభువు జక్కయ్యతో – ఇతడును అబ్రాహాము కుమారుడే. నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించిన దానిని వెదకి రక్షించడానికే మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో అంటాడు.

ఈ పండుగ సమయములో మనము జ్ఞాపకము చేసికోవలసిన గొప్ప సత్యము ఏమిటంటే.. నశించినదానిని వెదకి రక్షించడానికే మనుష్య కుమారుడు ఈ లోకమునకు వచ్చాడు. యేసు ప్రభువు జక్కయ్యను వెదకి రక్షించాడు. ఆయన నిన్ను నన్నుకూడ ఆలాగే వెదకి వెంటాడి రక్షించాడు. జక్కయ్యలోనున్న ఆశను ప్రభువు గుర్తించాడు. వెంటనే జక్కయ్య దగ్గరకు ప్రభువు వచ్చి పేరు పెట్టి అతనిని పిలిచాడు. ప్రభువు చూచినప్పుడు జక్కయ్య మారిపోయాడు. ఆయన అగ్నిజ్వాలలవంటి నేత్రములుగలవాడు. ఆయన చూపు దుష్టత్వమును చెదరగొడుతుంది. ప్రభువు ఆ గృహములో అడుగుపెట్టగానే ఆ యింటికి రక్షణ వచ్చింది. కొందరు మేము ఒక్కరమే ప్రభువును నమ్ముకున్నాము. భర్త, పిల్లలు రక్షింపబడలేదు అని చింతిస్తుంటారు. గాని ప్రభువునందు విశ్వాసముంచితే ఆయన నిన్ను నీ కుటుంబమునుకూడ రక్షిస్తాడు.

**"ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురు."** – అపొ.కార్య. 16:31

జక్కయ్య యింటికి యేసుప్రభువు వచ్చినప్పుడు జక్కయ్య మారుమనస్సు పొందాడు. అతనితోపాటు ఆ యింటివారందరు రక్షింపబడ్డారు. నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నదని ప్రభువు సెలవిస్తున్నాడు. మనము రక్షింపబడి పరలోకము పోతాము. మన యింటివారు విడువబడతారేమో నరక పాత్రులవుతారేమోననే అనుమానము కలిగియున్నవారికి పరిశుద్ధ గ్రంథములో చక్కని వాగ్దానముంది.

**"పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను."** – అపొ.కార్య. 2:38,39

ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును మీ కుటుంబమంతటికి చెందుతుంది. నీవు యేసుక్రీస్తునందు విశ్వాసముంచి రక్షింపబడితే తప్పక నీ యింటివారందరును రక్షింపబడతారు. పరిశుద్ధ గ్రంథములో కొర్నేలి మాత్రము కాదు. అతనితో అతని యింటివారందరు రక్షింపబడ్డారు. అందరిమీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడింది. ఆలాగే రాహాబు అను వేశ్య రక్షింపబడింది. ఆమెతోపాటు ఆమె యింటివారందరును రక్షింపబడ్డారు. దేవుని పిలుపు ప్రకారము నోవహు రక్షణ ఓడను నిర్మించాడు. ఆ రక్షణ ఓడలో కేవలము నోవహు మాత్రమే వెళ్లలేదు కాని అతని కుటుంబమంతయు ప్రవేశించింది. సొదొమ గొమొఱ్ఱా పట్టణములను అగ్ని గంధకముతో నశింపజేయక మునుపు లోతును అతని కుటుంబమును దేవుడు రక్షించాడు. దేవదూతలు దిగివచ్చి వారిని ఆ పట్టణములోనుండి బయటకు తీసికొనివచ్చారు. కాబట్టి ఈ రోజు దేవుని వాక్యము ధ్యానిస్తున్నవారిని దేవుడు ధైర్యపరుస్తున్నాడు. అభయవాక్కులను ఇస్తున్నాడు. నశించినదానిని వెదకి రక్షించడానికే మనుష్యకుమారుడు వచ్చాడు. ప్రజలను వారి పాపములనుండి విడిపించడానికి లోకరక్షకుడుగా వచ్చాడు. రోగములనుండి విడిపించాడు. భయభీతులలోనుండి విడిపించాడు. స్వస్థత విడుదల రక్షణ నివ్వడానికే ప్రభువు

ఈ భూలోకమునకు వచ్చాడు. యే ఒక్కరు నశించడము ప్రభువు చిత్తము కాదు. అందరూ రక్షింపబడాలన్నదే ఆయన చిత్తమైయున్నది.

యేసు ప్రభువు తనను గొప్ప జనసమూహము వెంబడిస్తున్నను అక్రమస్థుడు ధనవంతుడు దురాశపరుడు లంచగొండి అయిన జక్కయ్యను వెదకి రక్షించాడు. జక్కయ్యా, త్వరగా దిగిరా అని పిలిచి నేడు నేను నీ యింట ఉండవలసి యున్నదని చెప్పి అతని యింటిలోకి ప్రవేశించి నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నదని ప్రకటించాడు. నశించినదానిని వెదకి రక్షించాలని ప్రభువు ఎంత భారము కలిగియున్నాడో చూడండి. జక్కయ్యలో యేసును చూడాలనే చిన్న కోరిక కలిగింది కాని దేవుడు ఆ చిన్న ఆశను గొప్పగా ఆశీర్వదించాడు. జక్కయ్యా అని పేరు పెట్టి పిలిచి రక్షించాడు. జక్కయ్య పేరు ప్రభువుకు ఎలా తెలుసు అని అనుకోకండి. మనలో ప్రతి ఒక్కరి పేరు ఆయనకు తెలుసు. పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు అని దేవుడు అంటున్నాడు. ఆయన ఎంత శక్తిమంతుడంటే నక్షత్రముల సంఖ్యను నియమించి ఒక్కొక్క నక్షత్రమును పేరుపెట్టి పిలిచాడు. ఆయన నిన్ను నన్నుకూడ పేరుపెట్టి పిలిచి రక్షిస్తాడు. ప్రభువు జక్కయ్యను పిలువగానే ఆ పిలుపునకు స్పందించాడు. జక్కయ్యా త్వరగా దిగిరా అనగానే త్వరగా చెట్టుదిగి వచ్చాడు. ప్రభువు పిలుపుకు వెంటనే విధేయుడయ్యాడు. ప్రభువు - నీ యింట్లోకి వస్తానంటే యింట్లో చేర్చుకున్నాడు. తన హృదయములో స్వీకరించాడు. తప్పులన్నీ ఒప్పుకున్నాడు. ఆస్తిలో సగభాగము బీదలకు ఇస్తానంటున్నాడు. ఒకప్పుడు ప్రజలను దోచుకొనినవాడు ఇప్పుడు ఉదారస్వభావముతో ఆస్తిలో సగము బీదలకు పంచిపెడుతానని అంటున్నాడు. అన్యాయముగా దోచుకున్న డబ్బు తిరిగి నాలుగంతలు చెల్లిస్తానని అంటున్నాడు. జక్కయ్య ఎంతగా మారిపోయాడు! అతని జీవితము పూర్తిగా మారిపోయింది. ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతనసృష్టి. పాతవి గతించి సమస్తము నూతనముగా మార్చబడుతుంది. ప్రభువు ఒక్కడికే జీవితములు మార్చగలిగే శక్తి ఉంది. ఆయన ఒక్కడే నశించినదానిని వెదకి రక్షించగలడు. ఆయన మార్పులేని దేవుడు. నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా ఉన్నవాడు కాని ప్రభువును విశ్వసించినవారిని నూతన సృష్టిగా మార్చివేస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ! రక్షణ పిలుపు నీ యొద్దకు వచ్చినప్పుడు వెంటనే స్పందించాలి. ఆ పిలుపునకు విధేయుడవై రక్షింపబడాలి. రేపు ఎల్లుండి అని వాయిదా వేయకూడదు. నేడే రక్షణ దినము ఇదే మిక్కిలి అనుకూల సమయము. చాలా మంది ఎన్నో ప్రసంగములు వింటారు, వాక్యము వింటారు కాని దేవుని పిలుపుకు స్పందించరు. రేపు ఎల్లుండి అని వాయిదా వేస్తుంటారు. దేవుని డిక్షనరీలో రేపు అనే పదము లేదు. నేడే అనే పదమునకు పరిశుద్ధ గ్రంథములో ఎంతో ప్రాముఖ్యత ఉంది.

**"దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు."** - లూకా 2:11

సిలువలో వ్రేలాడుతున్న దొంగ యేసువైపు చూచి యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికోమంటాడు. అందుకు యేసు ప్రభువు వానితో...

**"నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నానను."** - లూకా 23:43

క్రిస్మస్ పండుగ ఎంతో హడావుడిగా వస్తుంది. వెళ్లిపోతుంది. ఎన్నో సందేశములు వింటున్నావు. క్రిస్మస్ అంటే నిజమైన అర్థము ఏమిటో గ్రహించావా? ఏదో ఆచారపరముగా పండుగ జరుపుకుంటున్నావా? యేసు ప్రభువు నీ కొరకే వచ్చాడు. నశించినదానిని వెదకి రక్షించడానికే మనుష్యకుమారుడు వచ్చాడు. నీ పాపపు స్థితినుండి నిన్ను లేవనెత్తి రక్షించడానికే యేసు ప్రభువు ఈ లోకమునకు వచ్చాడు. నిన్ను మార్చడానికే, క్రీస్తునందు నూతనసృష్టిగా మార్చడానికే ప్రభువు ఈ లోకమునకు వచ్చాడనే గొప్ప సత్యమును గ్రహించి ఆయన పిలుపుకు విధేయుడవై రక్షణ పొందాలి. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేస్తే ఏలాగు తప్పించుకుంటావు. ఎంత ఘోర పాపాత్ముడవైనా ప్రభువు చెంతకు వస్తే ఆయన తన పరిశుద్ధ రక్తములో నిన్ను కడిగి పవిత్రపరుస్తాడు.

**"ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము."** - హెబ్రీ 2:3

ప్రభువు ప్రేమ ఎంత గొప్పదంటే పాపియైన జక్కయ్యను చూశాడు. అతని యింటిలో ప్రవేశించి ఆ యింటికి రక్షణ దయచేశాడు. జక్కయ్యను పూర్తిగా మార్చివేశాడు. జక్కయ్య జీవితము చూస్తే ఆయన ధనవంతుడు సుంకపు గుత్తదారుడు. ధనవంతునికి ధనము తప్ప మరి దేనిమీద దృష్టి ఉండదు. ధనార్జనే ధ్యేయముగా జీవిస్తారు. కొన్ని సంవత్సరముల క్రితము ధనమా? - దేవుడా? అనే అంశముమీద యు.పి.ఎఫ్. సంఘములో ప్రసంగించాను. ఆ సందేశము సి.డి. కూడా విడుదలైంది. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము అని వాక్యము హెచ్చరిస్తుంది. ధనవంతుడికి ధ్యాసంతా ధనమేలాగు సమకూర్చుకోవాలనే ఉంటుంది. ధనము కూడబెట్టు కోవడములో దేవుడున్నాడనే సంగతి మరచిపోతాడు. ధనమే దేవుడని ధనమును పూజిస్తాడు. దేవుడిని వెదకడానికి సమయముండదు. ఆరాధనలకు రావడానికి సమయముండదు. ప్రార్థించడానికి సమయముండదు. తోటి విశ్వాసులతో కలసి దేవుని సన్నిధి అనుభవించే సమయముండదు. దేవుని కార్యములపట్ల ఆసక్తి ఉండదు. దృష్టంతా ధనము మీదే వుంటుంది. అందుకే పరిశుద్ధ గ్రంథములో - ఒకడు సర్వలోకమును సంపాదించుకొని వాని ఆత్మను పోగొట్టుకుంటే ప్రయోజనమేమని ప్రభువు అంటాడు. ధనవంతులు పరలోకములో ప్రవేశించుట దుర్లభమని యేసుప్రభువు అంటాడు. ఒంటె సూది బెజ్జములో ప్రవేశిస్తుందేమో గాని ధనవంతులు పరలోకములో ప్రవేశించుట అసాధ్యము. కాని మనుష్యులకు అసాధ్యమైనదానిని దేవుడు సాధ్యపరచగలడు. అట్టి ధనవంతులుకూడ తమ దృష్టిని ధనముమీదనుండి తొలగించుకొని, మారుమనస్సు పొంది దేవుని వెదకినప్పుడు దేవుడు వారిని తప్పకుండ రక్షిస్తాడు.

జక్కయ్యకూడ ధనవంతుడు. ధనము సంపాదించుటకు ప్రయాసపడుతు ధనము వెంట పరుగెత్తి అలసిపోయి ప్రభువును చూడాలనుకున్నాడు. ధనమును లోకమును ప్రేమించిన వ్యక్తి ఇప్పుడు ధనముమీదనుండి దృష్టి తొలగించుకొని దేవునివైపు మరలాడు. జక్కయ్యా అని పిలువగానే ప్రభువు పిలుపుకు స్పందించి వెంటనే విధేయుడై ప్రభువును తన యింట చేర్చుకున్నాడు. తన హృదయములోకూడ ప్రభువును చేర్చుకున్నాడు. ఎప్పుడైతే ప్రభువు జక్కయ్యను దర్శించాడో జక్కయ్య పూర్తిగా మారిపోయాడు. తాను అన్యాయముగా సంపాదించిన ఆస్తిని బీదలకు పంచిపెడతానని అంటున్నాడు. తాను ఎవరి దగ్గరయితే అక్రమముగా డబ్బు దోచుకున్నాడో వారికి తిరిగి నాలుగంతలు చెల్లిస్తానని అంటున్నాడు. ప్రభువు నిమిత్తము తనకు కలిగిన సమస్తమును వదలుకోవడానికి సిద్ధపడ్డాడు. క్రీస్తునందు నూతన సృష్టిగా మారిపోయాడు. దేవునికి స్తోత్రము! హల్లెలూయ!

**"మరియు పరలోకరాజ్యము, మంచి ముత్యములను కొనవెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని, పోయి తనకు కలిగినదంతయు అమ్మి దాని కొనును."** - మత్తయి 13:45,46

అమూల్యమైన ముత్యము యేసుప్రభువే. జక్కయ్య యేసు ప్రభువనే అమూల్యమైన ముత్యమును కనుగొని దానిని సంపాదించుకొనుటకు తనకు కలిగినదంతయు విడిచిపెట్టాడు. శాశ్వతమైన నిత్యమైన పరలోకరాజ్యము పొందడానికి అశాశ్వతమైన దానిని త్యజించాడు. ఈ లోకరీతిగా నీవెంత

ధనవంతుడవైనా, బ్యాంక్‌లో నీకెంత ధనమున్నా ఏదో ఒకరోజు నీకు కలిగినవన్నియు ఇక్కడే భూమిమీద విడిచిపెట్టి వెళ్లవలసిందే. ఏదియు నీ వెంటరాదు. అందుకే యోబు భక్తుడు **"నేను నా తల్లి గర్భములోనుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లెదను; యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొని పోయెను, యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక."**

– యోబు 1:21 అని అంటాడు.

**"వాడు చనిపోవునప్పుడు ఏమియు కొనిపోడు వాని ఘనత వానివెంట దిగదు."** – కీర్తనలు 49:17

ఈ లోకరీతిగా నీకు ధనము హెచ్చినను దానిమీద లక్ష్యముంచ కూడదని వాక్యము హెచ్చరిస్తుంది. ఒకనికి కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదు. దేవుడు లేకుండ ఎంత ధనమున్నను అంతయు వ్యర్థము. ప్రకటన గ్రంథము 3వ అధ్యాయములో ఆత్మదేవుడు లవొదికయ సంఘమును గద్దిస్తున్నాడు.

**"నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగక, నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు. నీవు ధనవృద్ధి చేసికొనునట్లు అగ్నిలో పుటమువేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను."** – ప్రకటన 3:17,18

ధనమే తమ లక్ష్యముగా కలిగి దేవుడిని మరచిపోయిన లవొదికయ సంఘమును ఆత్మదేవుడు గద్దిస్తున్నాడు. హెచ్చరిస్తున్నాడు. లూకా సువార్త 12వ అధ్యాయములో ఒక ధనవంతుడున్నాడు. ఆ ధనవంతుడిని ప్రభువు – వెర్రివాడా అని సంబోధిస్తున్నాడు.

**"ఒక ధనవంతుని భూమి సమృద్ధిగా పండెను. అప్పుడతడు నా పంట సమకూర్చుకొనుటకు నాకు స్థలము చాలదు గనుక నేనేమి చేతునని తనలో తానాలోచించుకొని –నేనీలాగు చేతును; నా కొట్లు విప్పి, వాటికంటె గొప్పవాటిని కట్టించి, అందులో నా ధాన్యమంతటిని, నా ఆస్తిని సమకూర్చుకొని నా ప్రాణముతో – ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననుకొనెను. అయితే దేవుడు –వెఱ్ఱివాడా, యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నాను; నీవు సిద్ధపరచినవి ఎవనివగునని అతనితో చెప్పెను. దేవునియెడల ధనవంతుడు కాక తనకొరకే సమకూర్చు కొనువాడు ఆలాగుననే యుండునని చెప్పెను."** – లూకా 12:16-21

ధనము ఘనత దేవుడిచ్చే ఆశీర్వాదములు. నీ దృష్టి ఆశీర్వాదములమీద ఉండకూడదు, ఆశీర్వదించిన దేవునిమీద ఉండాలి. దేవుడనుగ్రహించు రక్షణను పొందాలి. భయముతోను వణకుతో దేవుడనుగ్రహించిన రక్షణను కాపాడుకోవాలి. కాని కొంతమంది రక్షణను నిర్లక్ష్యము చేస్తారు. ధనార్జనే తమ ధ్యేయముగా దేవుని మరచి లోకనటనలో పడి కొట్టుకొనిపోతుంటారు. అట్టివారు దేవుని రక్షణ పిలుపుకు స్పందించకుండ తమ హృదయములను కఠినపరచుకుంటారు. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసి తప్పించుకోలేవు. జాగ్రత్త! జక్కయ్యకూడ లోకరీతిగా ధనవంతుడే. అయినా దేవుని యెరుగని దరిద్రుడు, దౌర్భాగ్యుడు, దిక్కుమాలినవాడు, గ్రుడ్డివాడు. కాని ఎప్పుడయితే ప్రభువు అతనిని దర్శించాడో పూర్తిగా మారిపోయాడు. నూతన సృష్టిగా మార్చబడ్డాడు. దేవునియందు ధనవంతుడిగా మారిపోయాడు. యేసుక్రీస్తు అనే అమూల్యమైన ముత్యమును కనుగొని, ఆ అమూల్యమైన ముత్యమును సంపాదించుకొనుటకు తనకు కలిగినదంతయు వ్యయపరచుకున్నాడు. దేవుని కలిగియుండుటయే గొప్ప ధననిధి. దేవునికి స్తోత్రము! కొందరు పేరుకు మాత్రమే క్రైస్తవులు. మందిరమునకు వెళతారు. కాని జీవితములలో మార్పు ఉండదు. నామకార్థమైన క్రైస్తవ జీవితము కలిగి దేవుని కార్యములపట్ల ఎలాంటి శ్రద్ధ ఆసక్తిలేకుండ ఉంటారు. నశించిపోతున్న ఆత్మలపట్ల ఎలాంటి భారముండదు. క్రిస్మస్ పండుగ రాగానే ఎంతో సంబరముగా ఆడంబరముగా జరుపుకుంటారు. కాని క్రీస్తు ఈ లోకములో ఎందుకు జన్మించాడో వారికి తెలియదు. దానివలన ఏమి ప్రయోజనము? ప్రభువు ఎందుకు జన్మించాడో నీకే గ్రహింపులేకుంటే ప్రభువు నెరుగని అన్యజనులకు ఏమి సువార్త ప్రకటిస్తావు. క్రిస్మస్ అంటే నీవు కొంతమందికైనా క్రీస్తునుగూర్చిన వార్తను ప్రకటించాలి. యేసుక్రీస్తు లోకరక్షకుడని, నశించినదానిని వెదకి రక్షించడానికే వచ్చాడని, ప్రజలను వారి పాపములనుండి విడిపించడానికి రక్షకుడిగా జన్మించాడని తెలియచేయాలి. నీవు అనుభవించే సంతోషము ఇతరులకు పంచాలి. విశ్వాసులకు నశించిపోతున్న ఆత్మలపట్ల భారముండాలి. జక్కయ్య ధనాశతో నశించిపోతున్నాడు. కాని ప్రభువునుగూర్చి విని ప్రభువును చూడాలనే కోరిక కలిగింది. ప్రభువు అతనిలో చిగురించిన ఆ ఆశను గుర్తించి అతని దగ్గరకు వచ్చి, జక్కయ్యా అని పిలిచి అతని యింట్లో అడుగుపెట్టి అతనిని మార్చాడు. ఒక అక్రమస్థుని యింట అడుగుపెట్టి అతనిని రక్షించాడు. ప్రభువు దృష్టి తనను వెంబడిస్తున్న జనసమూహముపై లేదు. గాని నశించిపోతున్న జక్కయ్యను వెదకి రక్షించాడు. యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన మనము కూడ క్రీస్తు మనస్సు కలిగియుండాలి. నశించిపోతున్న ఆత్మలపట్ల భారము కలిగి కొంత మందికైనా క్రీస్తునుగూర్చిన వార్త ప్రకటించాలి. ప్రకటించేవారు లేకుంటే ఎలా వింటారు? ఒక పాపి మారుమనస్సు పొందితే పరలోకములో గొప్ప సంతోషము కలుగుతుంది. బండలాంటి మొండి హృదయముగలవారు రక్షింపబడాలని ప్రార్థన చేస్తున్నావా? ఆయన బండలాంటి హృదయమును బ్రద్దలు చేస్తాడు. కొండలను పొట్టులాగా చేస్తాడు. కొండవంటి బండవంటి మొండివారు రక్షణ పొందుతారు. రక్షణ అందరికి వాగ్దానము చేయబడింది. యేసుక్రీస్తు సర్వలోక పాపపరిహారార్థము సిలువలో బలి అయ్యాడు. నశించినదానిని వెదకి రక్షించుటకొరకే మనుష్యకుమారుడు వచ్చాడు. పాపి పాపములోనే నశించడము దేవుని చిత్తము కాదు. అందరూ రక్షింపబడాలని దేవుని చిత్తమైయున్నది. కాబట్టి ఈ వాక్యము ధ్యానిస్తున్న నీవు ఎంత ఘోర పాపాత్ముడవైనా ప్రభువు సన్నిధికి వచ్చి పాపములు ఒప్పుకుంటే ఆయన నిన్ను రక్షిస్తాడు. ధనార్జనే ధ్యేయముగా దేవుని మరచిపోయి ఆత్మీయ దారిద్ర్యములో నశించిపోతున్నావా? నీ దృష్టి ధనముమీదనుండి దేవుని వైపు మరల్చుకో. ఆయన జక్కయ్యను రక్షించిన దేవుడు నిన్నుకూడ రక్షిస్తాడు. నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నదని సెలవిస్తాడు. కాబట్టి ప్రభువు పిలుపుకు స్పందించి రక్షణ పొందాలి. ఎవడైనను క్రీస్తునందున్నయెడల నూతన సృష్టిగా మార్చబడతాడు. అందరూ రక్షింపబడాలనే ఆయన రాకడ ఆలస్యమవుతుంది. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేయకుండ మారు మనస్సు పొందు. నేడే రక్షణ దినము. ప్రభువును రక్షకుడిగా నీ హృదయములోకి ఆహ్వానించు. యేసుక్రీస్తు నీ హృదయములో జన్మించినప్పుడే నిజమైన క్రిస్మస్. ప్రభువు నీ హృదయములో జన్మించడానికే లోకములో రక్షకుడిగా ఉదయించాడు. నశించినదానిని వెదకి రక్షించడానికే మనుష్యకుమారుడు వచ్చాడు. ఇదే క్రిస్మస్ శుభసందేశము. దేవునికి స్తోత్రము! హల్లెలూయా!

# దేవుని సహస్రనామములు

గత సంచిక తరువాయి...

## 251. కుమ్మరి - యెషయా 64:8

**"యెహోవా, నీవే మాకు తండ్రివి మేము జిగటమన్ను నీవు మాకు కుమ్మరివాడవు మేమందరము నీ చేతిపనియై యున్నాము."** - యెషయా 64:8

'కుమ్మరి' ఇది దేవుని నామము. ఈ నామము ధ్యానించిన తరువాత నాలో విశ్వాసము పెరిగిపోయింది. దేవునికి ఇంకా సన్నిహితముగా అయిపోయాను. ఆయన పరమ కుమ్మరి. మనము ఆయన చేతిలో జిగటమన్నుగా ఉన్నాము. ఆయన చేతిపనియై యున్నాము, పరమ కుమ్మరి చిత్తమునకు నిన్ను నీవు సమర్పించుకొనినప్పుడు నిన్ను సరియైన పాత్రగా తీర్చిదిద్దుతాడు. 'కుమ్మరి' అనే నామము ధ్యానించినప్పుడు అసలు కుమ్మరివాడు ఏమేమి చేస్తాడో తెలిసికోవాలనే ఆసక్తి కలిగింది. వెంటనే ఇక్కడ మందిరమునకు ఒక కుమ్మరి కుటుంబమునుండి రక్షింపబడి దేవుని సేవ చేస్తున్న సేవకుడు వచ్చాడు. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. పరిశుద్ధాత్ముడు నాతో అంటున్నాడు కుమ్మరివాడు ఏమి చేస్తాడో తెలిసికోవాలని ఆశించావు గదా అందుకే నేనే అతనిని ఇక్కడకు నడిపించాను అన్నాడు. కుమ్మరివాడు అనే నామము నాకిచ్చి, కుమ్మరివాడిని నా దగ్గరకు పంపినందుకు దేవుని స్తుతించాను. కొద్ది సమయము అతనితో గడిపి కుమ్మరివాడు మట్టితో ఏవిధముగా పనిచేస్తాడో అని ఎన్నో సత్యములు తెలుసుకున్నాను. వాటిద్వారా పరిశుద్ధాత్ముడు ఎన్నో ఆత్మీయ పాఠములు నాకు బోధించాడు. దేవునికి స్తోత్రములు!

ఈ నామము ఎత్తి ప్రార్థించినప్పుడు నీ సమస్యలు తీరిపోతాయి.

**"ఉత్తరదిక్కునుండి నేనొకని రేపుచున్నాను నా నామమున ప్రార్థించువాడొకడు సూర్యోదయ దిక్కునుండి వచ్చుచున్నాడు. ఒకడు బురద త్రొక్కునట్లు కుమ్మరి మన్ను త్రొక్కునట్లు అతడు సైన్యాధిపతులను నలగద్రొక్కును."** - యెషయా 41:25

అంటే కుమ్మరివాడు మట్టిని త్రొక్కునట్లు నీ సమస్యలన్నీ పరమ కుమ్మరివాడైన దేవుడు పాదముల క్రింద త్రొక్కివేస్తాడు. అందుకే దేవుని బిడ్డలు సమస్యలు తలమీద పెట్టుకోరు. వారి పాదముల క్రిందే సమస్యలు త్రొక్కి పెడతారు. కుమ్మరి ఎంతో నైపుణ్యముతో నేర్పరితనముతో కుండలను తయారుచేస్తాడు. దేవుడు – సర్వసృష్టిని దానిలోని సమస్తమును సృజించిన పరమ కుమ్మరి. ఆ పరమ కుమ్మరి చేతి పనియే నీవు నేను. ఆ పరమ కుమ్మరి చేతిలోని జిగట మన్నుగా ఉన్నాము. సంపూర్ణ విధేయతతో, సంపూర్ణముగా నిన్ను నీవు కుమ్మరివాని చిత్తమునకు సమర్పించుకోవాలి. 'కుమ్మరి' అనే నామముపై దీర్ఘముగా ప్రసంగించడానికి పరిశుద్ధాత్ముడు నన్ను సిద్ధపరచాడు. కుమ్మరి పాత్రను ఎంతో చక్కగా తయారు చేసినప్పుడు ఆ కుండలు, పాత్రలను చూచి ప్రజలు ఆకర్షితులవుతారు. ఆ జిగటమన్ను కుమ్మరి వాని చిత్తమునకు సంపూర్ణముగా లోబడింది. కుమ్మరివాడు తన నేర్పరితనముతో నైపుణ్యముతో ఆ జిగట మన్నును చక్కని పాత్రగా తయారు చేశాడు. కుమ్మరి మొదట ఆ జిగటమన్ను ఎక్కడ దొరుకుతుందో అన్వేషిస్తాడు. కాలువల దగ్గర, నదీ తీరములో, ఎక్కడెక్కడ దొరుకుతుందో అక్కడకి వెళ్లి బంకమన్నును సమకూర్చుకుంటాడు. సాధారణముగా ఈ బంక మట్టి, జిగటమట్టి పెడ్డలు, పెడ్డలుగా వుంటాయి. గూటము లేదా 'సల్పా' అనే కట్టెతో ఈ మట్టి పెడ్డలను పొడిగా చేస్తారు. తరువాత దీనిని జల్లెడ పట్టి సన్నని మట్టిని, రాళ్ల మట్టిని వేరుచేస్తారు. మొదట రాళ్లమట్టిని గుండ్రముగా పోస్తారు. ఆ గుండ్రములోపల సన్నని మట్టి పోసి మధ్యలో గుంట చేసి నీళ్లు పోస్తారు. ఆ మట్టిని నానబెట్టి బాగా త్రొక్కుతాడు. త్రొక్కిన ఆ మట్టిని ఒక రోజంతా అలాగే నానబెడతాడు. తరువాత ఆ నానిన ముద్దను తీసికొని కుమ్మరివాడు తన సారెమీదుంచి వడిగా త్రిప్పుతు తనకు కావలసిన ఆకారములోకి మార్చుతాడు. కుమ్మరివాడి మనస్సులో ఉన్న సంకల్పము ఆ మట్టి ముద్దలోకి తేవాలని ఉద్దేశిస్తాడు. అది ఆయన చిత్తము. ఆ మట్టి సారెపై వడిగా తిరుగుతున్నప్పుడు అది విడిపోకుండ దాని వెనుక తన చేతులను ఉంచుతాడు. అలాగే పరమ కుమ్మరియైన ప్రభువు నిన్ను తన సారూప్యములోకి మలచడానికి, ఆయన వాడుకునే అర్హమైన పాత్రగా చేసేటప్పుడు ఈ లోకములో నీకు కొన్ని శ్రమలు కలుగుతాయి. కాని ఆ శ్రమలో నిన్ను ఒంటరిగా విడువడు. నీకు తోడైయుంటాడు. నిన్ను విడువడు. ఎడబాయడు. దేవునికి స్తోత్రము!

కుమ్మరివాని చెయ్యి ఏ విధముగా సారెమీద తిరుగుతున్న మట్టి ముద్ద వెనుక ఉండి విడిపోకుండా భద్రముగా కాపాడుతుందో అలాగే శ్రమపడుతున్న విశ్వాసులు క్రుంగిపోకుండా దేవుని హస్తము ఎల్లవేళల్లో తోడుగా వుంటుంది. కుమ్మరి చేతిలో సారెపై పాత్ర తయారయిన తరువాత నున్నటిరాయిని లోపల తట్టు ఉంచి 'సల్పా' కట్టెతో కొడతాడు. ఎన్ని దెబ్బలు ఆ పచ్చికుండకు తగిలితే కుండ అంత సున్నితముగా నునుపుగా తయారవుతుంది. కుమ్మరివాని చేతిలో ఎన్ని దెబ్బలు తగిలితే అంత సున్నితముగా తయారవుతుంది. ఆ విధముగా తయారయిన కుండలను కుమ్మరివాడు గదిలో భద్రముగా కాపాడుతాడు. అలాగే విశ్వాసిని దేవుడు భద్రముగా కాపాడుతాడు. ఇశ్రాయేలును కాపాడువాడు కునకడు నిద్రపోడు. కుమ్మరి ఇటుకలతో ఆవము లేదా బట్టి లాంటి దానిని తయారు చేసి అందులో కట్టెలు వేసి బాగా మంట పెడతాడు. ఆ మంటలో ఈ తయారయిన కుండలను వేసి రెండు రోజులు బాగా కాలుస్తాడు. రాత్రింబగళ్ళు రెండు రోజులు ఆ మంట మండుతూనే వుంటుంది. ఆ మంటలో కుండలు కాలి గట్టిపడతాయి. శ్రమలో విశ్వాసియొక్క విశ్వాసము బలపడుతుంది. నేను ఆ కుమ్మరి వానిని అడిగాను – ఈ విధముగా తయారు చేసేటప్పుడు సారెపై ఆ మట్టి ముద్ద విడిపోతే కుమ్మరి ఏం చేస్తాడని.

కుమ్మరివాని చేతిలోనుండి విడిపోతే తిరిగి దానిని బాగుచేస్తాడని చెప్పాడు. అంతా తయారయిన తరువాత విడిపోతే ప్రక్కకు పార వేస్తాడన్నాడు. ఇది వినగానే నా గుండె గుభేల్‌మంది. నీవు దేవుని చేతిలోనుండి విడిపోతే దేవుడు నిన్ను సరిచేయగలడు. కాని దేవునికి వేరైతే నీగతి అధోగతే. దేవునిలోనే వుండాలి. ఇవన్నీ కుమ్మరివాడు ప్రతిరోజు చేసే కార్యములు.

కుమ్మరియైన యేసుప్రభువు నిన్ను వెదకి రక్షించి నీవు రక్షింపబడిన నాటినుండి నీ జీవితములో ఎన్నో కార్యములు జరిగిస్తున్నాడు. ఆయన పని నీమీద జరుగుతూనే ఉంటుంది. కొన్నిసార్లు నిన్ను ఇంట్లో సమస్యలు, ఉద్యోగ స్థలములో సమస్యలు, అసమాధానము, అనారోగ్యత వెంబడిస్తుందా? నిన్ను అర్థము చేసికొనేవారులేరని చింతించకు.

జిగటమన్నైన నీవు పరమ కుమ్మరియైన ప్రభువు హస్తాలలో ఉన్నావని మరచిపోకు. ఏనాడు ఆయన నిన్ను విడచిపెట్టడు. చక్కని పనికివచ్చే ప్రయోజనకరమైన పాత్రగా తయారు చేస్తాడు. ఆయన చిత్తమునకు అవిధేయత చూపితే, ఆయన చేతుల్లోనుండి మాటిమాటికి విడిపోతే ఇక పనికిరావని ప్రక్కన పారవేస్తాడు. కొన్నిసార్లు నీవు క్షమాపణ వేడుకుంటే ప్రభువు క్షమించి కృపచూపి నీయందు కనికరపడతాడు. కాని కృప విస్తారముగా ఉందని నీలో ఇంకా అవిధేయత అక్రమము విస్తరిస్తే దేవుని శిక్షకు గురి అవుతావని జ్ఞాపకము చేస్తున్నాను.

**"మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి యికను ఉండదు గాని, న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును."**

- హెబ్రీ. 10:26-27

కుమ్మరివాడు జిగటమట్టిని తనకిష్టమైన పాత్రగా చేస్తాడు. ఆ మట్టి నన్ను ఏమి చేస్తున్నావు? నాకు ఏ రూపమును ఇస్తున్నావని కుమ్మరిని ఏనాడు ప్రశ్నించదు. నన్నెందుకు ఈ విధముగా నలుగగొడుతున్నావని ప్రశ్నించదు. సంపూర్ణమైన విధేయతతో సంపూర్ణముగా కుమ్మరి చిత్తమునకు సమర్పించుకుంటుంది.

**"మంటికుండ పెంకులలో ఒక పెంకై యుండి తన్ను సృజించిన వానితో వాదించువానికి శ్రమ. జిగటమన్ను దాని రూపించువానితో నీవేమి చేయుచున్నావని అనదగునా? వీనికి చేతులు లేవని నీవు చేసినది నీతో చెప్పదగునా?"** - యెషయా 45:9

దేవుని చిత్తమునకు సంపూర్ణముగా లోబడేవారికి ఆశీర్వాదములు, అవిధేయులమీదకు దేవుని ఉగ్రత వస్తుంది. దేవునికి విధేయులై దేవునికి మహిమతెచ్చే పాత్రలుగా ఉంటారా? లేక దేవునికి అవిధేయులై దేవుని ఉగ్రత పాత్రలుగా మారిపోతారా? పగిలిపోయిన కుండలను కుమ్మరివాడు ఏ విధముగా పగులగొడతాడో అదే విధముగా ఏమియు మిగులకుండ కుమ్మరివాని చేతిలో కుండవలె పగులగొడతానని ఇశ్రాయేలీయులను హెచ్చరిస్తున్నాడు.

**"మీరు ఈ వాక్యమువద్దని త్రోసివేసి బలత్కారమును కృత్రిమమును నమ్ముకొని అట్టి వాటిని ఆధారము చేసికొంటిరి గనుక ఈ దోషము మీకు ఎత్తయిన గోడనుండి జోగిపడబోవుచున్న గోడ అండవలె అగును అది ఒక్క క్షణములోనే హఠాత్తుగా పడిపోవును. కుమ్మరి కుండ పగులగొట్టబడునట్లు ఆయన ఏమియు విడిచిపెట్టక దాని పగులగొట్టును. పొయిలో నుండి నిప్పు తీయుటకు గాని గుంటలోనుండి నీళ్లు తీయుటకు గాని దానిలో ఒక్క పెంకైనను దొరకదు."** - యెషయా 30:12-14

చివరకు పొయ్యిలోనుండి నిప్పు తీయుటకు గాని, గుంటలో నుండి నీళ్లు తీయడానికికూడ పెంకు పనికిరాదు. విరిగిపోయి పనికిరాని పాత్రగా మారిపోతుంది. ఎక్కడ అవిధేయత, లోబడనొల్లని స్వభావము, తిరుగుబాటు వుంటుందో అక్కడ తప్పకుండ దేవుని శిక్ష ఉంటుందని ఇశ్రాయేలు ప్రజలకు ప్రవక్త జ్ఞాపకము చేస్తున్నాడు. ఒక పెంకు యోబుకు సహాయకారిగా మారింది. దేహమంతా కురుపులు వచ్చినప్పుడు గీకుకోవడానికి ఈ చిల్ల పెంకు సహాయపడింది.

**"అతడు ఒళ్లు గోకుకొనుటకై చిల్ల పెంకు తీసికొని బూడిదెలో కూర్చుండగా..."** - యోబు 2:8

దేవుని ఉగ్రతకు లోనయి నిప్పు తీయడానికి నీళ్లు తీయడానికి పనికిరాని పెంకు, నా జీవితము భ్రష్టమైపోయిందని ఎంతగా ప్రార్థించిందో పనికిరాని పెంకుగా మారిపోయానని ఎన్ని కన్నీళ్లు విడిచిందో, దేవుడు కనికరించి దైవజనునికి సహాయము చేసే అవకాశమును ఇచ్చాడు. పశ్చాత్తాపముతో ప్రార్థిస్తే దేవుడు కనికరిస్తాడు.

యిర్మీయా ప్రవక్తతో దేవుడు సెలవిస్తున్నాడు. కుమ్మరివాని ఇంటికి వెళ్లమంటున్నాడు.

**"యెహోవా యొద్దనుండి యిర్మీయాకు ప్రత్యక్షమైన వాక్కు - నీవు లేచి కుమ్మరి యింటికి పొమ్ము, అక్కడ నా మాటలు నీకు తెలియజేతును. నేను కుమ్మరి యింటికి వెళ్లగా వాడు తన సారెమీద పని చేయుచుండెను. కుమ్మరి జిగటమంటితో చేయుచున్న కుండ వాని చేతిలో విడిపోగా ఆ జిగటమన్ను మరల తీసికొని కుమ్మరి తనకు యుక్తమైనట్టుగా దానితో మరియొక కుండ చేసెను. అంతట యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను - ఇశ్రాయేలువారలారా, ఈ కుమ్మరి మంటికి చేసినట్లు నేను మీకు చేయలేనా? యిదే యెహోవా వాక్కు - జిగటమన్ను కుమ్మరిచేతిలో ఉన్నట్టుగా ఇశ్రాయేలువారలారా, మీరు నా చేతిలో ఉన్నారు. దాని పెల్లగింతుననియు, విరుగగొట్టుదుననియు, నశింప జేయుదుననియు ఏదోయొక జనమునుగూర్చి గాని రాజ్యమునుగూర్చి గాని నేను చెప్పియుండగా ఏ జనమునుగూర్చి నేను చెప్పితినో ఆ జనము చెడుతనముచేయుట మానినయెడల నేను వారికి చేయ నుద్దేశించిన కీడునుగూర్చి సంతాపపడుదును. మరియు కట్టెదననియు, నాటెదననియు ఒక జనమునుగూర్చి గాని రాజ్యమునుగూర్చి గాని నేను చెప్పియుండగా ఆ జనము నా మాట వినకుండ నా దృష్టికి కీడుచేసినయెడల దానికి చేయదలచిన మేలునుగూర్చి నేను సంతాపపడుదును."**

- యిర్మీయా 18:1-10

(మిగతా భాగము వచ్చే సంచికలో)


**దయచేసి గమనించండి** UPF Ph. 040-27624030, 27624031

"యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్" పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను చెక్ ద్వారా, డి.డి. ద్వారా మరియు ఆన్‌లైన్ బ్యాంకు ద్వారా మాకు పంపగలరు.

మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.

బ్యాంకు మరియు ఖాతా వివరాలు :

**United Peoples Fellowship, Current a/c no. 13391100000946 Andhra Bank, Ramnagar.**

IFSC Code ANDB0001339 ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ANDB0001339

ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేదీ, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 99. కుమారుడా ధైర్యముగా ఉండుము.

- మత్తయి 9:2

**"ఆయన దోనె యెక్కి సముద్రము దాటి తన పట్టణములో ప్రవేశింపగా ఇదిగో జనులు పక్షవాయువుతో మంచముపట్టియున్న యొకని ఆయనయొద్దకు తీసికొనివచ్చిరి. యేసు వారి విశ్వాసముచూచి - కుమారుడా ధైర్యముగా ఉండుము, నీ పాపములు క్షమింపబడియున్నవని పక్షవాయువు గల వానితో చెప్పెను."** - మత్తయి 9:1,2

**"కుమారుడా ధైర్యముగా ఉండుము."** అనే వాగ్దానము బాగానే ఉంది. కాని కుమారుడా అని ఉంది. మరి కుమార్తెలంతా ఏమికావాలి? అంటే మీకు కూడా పరిశుద్ధ గ్రంథములో వాగ్దానము ధైర్యంగా ఉండమని చెబుతుంది**"కుమారీ, ధైర్యముగా ఉండుము, నీ విశ్వాసము నిన్ను బాగుపరచెనని చెప్పగా ఆ గడియనుండి ఆ స్త్రీ బాగుపడెను."**

- మత్తయి 9:22

**"నా ప్రాణమా, నీవు ఏల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము."**

- కీర్తనలు 42:5

ఈ రోజు నీవు దేనిగురించో గాని అధైర్యంగా ఉన్నావు. నీవు నీ ధైర్యాన్ని కోల్పోతున్నావు. ప్రభువు ఆత్మ నీతో మాట్లాడుతున్నాడు.

నీవు కుమారుడవైనా, కుమార్తెవైనా, ఎక్కడున్నా, నీ పరిస్థితి ఎలా ఉన్నా నీ ధైర్యం సన్నగిల్లుతున్న వేళలో ప్రభువు 'కుమారుడా, కుమారీ, ధైర్యంగా ఉండుమని మాట్లాడుతున్నాడు. ఏ భాషలో చెప్పినా **'ధైర్యంగా ఉండు, భయపడకు'** అనేవి ఎంతో మంచి మాటలు. భయపడకు అంటే మరో విధంగా ధైర్యంగా ఉండమని అర్థం.

పక్షవాయువుగలవాడు పూర్తిగా తన ధైర్యాన్ని కోల్పోయాడు. కాళ్లు చేతులు పడిపోయి మంచంమీద పడి ఉన్నాడు. అతనికి స్వంతగా నిలబడడానికి, నడవడానికి శక్తిలేదు. స్వస్థపరచు యేసు ప్రభువు దగ్గరికి రావడానికి త్రాణ లేనివాడిగా ఉన్నాడు. మంచం పట్టిన ఆ పక్షవాయువు గలవానిని ప్రభువు ఉన్న ఇంటికప్పు ఊడదీసి ఆ రోగిని యేసుప్రభువు పాదములయొద్ద దింపవలసిన పరిస్థితి. అలా ఏమాత్రము ఉనికిలేని స్థితిలో ఉన్న వ్యక్తితో ప్రభువు. **'కుమారుడా, ధైర్యముగా ఉండుము'** అని అంటున్నాడు. నిలబడుటకు, నడుచుటకు శక్తిలేని వ్యక్తి. ఒకర్ని ఆశ్రయించకుంటే జీవితం గడవని వ్యక్తితో ప్రభువు **'కుమారుడా, ధైర్యంగా ఉండు'** అని అంటున్నాడు.

నీవు ప్రార్థన చేసేటప్పుడు ఎవరి సన్నిధిలో ఉన్నావో ఒక్కసారి ఆలోచించు. ఇంటికప్పు ఊడదీసి పక్షవాయువుగలవానిని ఎవరి సన్నిధి దింపారో ఆయన సర్వశక్తిగల దేవుడు. ఆయన పక్షవాయువుగలవానికి మంచం మీదనుండి లేపి నీ పరుపు ఎత్తికొని నడువు అన్నప్పుడు అతను లేచి నడిచాడు. ప్రభువున్న ఆ ఇంటిలోపల, ద్వారం వద్ద జనసమూహం కిక్కిరిసి ఉన్నందున స్థలంలేక అతన్ని మోసికొనివచ్చిన నలుగురు మనుష్యులు ఇంటికప్పు ఊడదీసి అతన్ని ప్రభువు ఎదుట దింపారు. నేనెప్పుడూ అనుకుంటాను. ఆ ఇంటి యజమాని ఎవరు? ఎంత మంచివాడు. యేసుప్రభువుకు ఇంట్లో స్థానం ఇచ్చాడు జనసమూహం అంతా కిక్కిరిసి ఉంది. ఇళ్లంతా గోలగా ఉంది. అదీ భరిస్తున్నాడు. అదంతా సరిపోనట్లు కొందరు వ్యక్తులు వచ్చి ఇల్లు కప్పు ఊడదీస్తున్నారు. నీ ఇంటి గోడమీద గీతపడితే నీవు ఊరుకుంటావా? అతనిది ఎంత సహనం. యేసుప్రభువు ఉన్న వ్యక్తి ఇన్ని స్వభావాలు కలిగి ఉంటాడు. యేసు ప్రభువు ఎవరి గుండెల్లో ఉంటాడో వారిలో మంచి స్వభావం ఉంటుంది. ఇంటి కప్పు ఊడదీస్తున్నా మౌనంగా ఉన్నాడు. ఫర్వాలేదులే. ఏదో ఒక మంచి కార్యము జరగనీయి అని అనుకొని ఉంటాడు. ప్రభువు పక్షవాయువు గలవానితో కుమారుడా, ధైర్యముగా ఉండుము. నీ పాపములు క్షమింపబడి యున్నవని చెప్పాడు.

ఈ రోజు నీవు, పాపభారంతో ఉంటే ప్రభువు నీకు విడుదల, ఆశీర్వాదం అనుగ్రహిస్తాడు. ప్రభువు నీతో నీ పాపములు క్షమింపబడి యున్నవని చెబుతున్నాడు. పాపమువలన వచ్చు జీతము మరణము, రోగము, శాపము, కీడు. పాపములు క్షమింపబడినప్పుడు పక్షవాయువు గలవానికి స్వస్థత వచ్చింది. అతను దిగ్గున లేచి నిలుచున్నాడు నడవడానికి శక్తి పొందాడు. అంతేకాదు అతని పరుపు అతను చుట్టుకొని మోసికొని వెళ్తున్నాడు. ఎంత అద్భుతం! నీకు అసాధ్యమైనవన్నీ ప్రభువులో సాధ్యమవుతాయి. ఈ రోజు నిన్ను చూచి వీడు ఎక్కడ ఈ కుటుంబములో నిలబడతాడు? పారిపోనైనా పారిపోతాడు లేకుంటే మరి ఏదైనా చేసికుంటాడు. వీని బ్రతుకు అంతవరకు వచ్చింది అని లోకం అంటుంది. కాని నీవు మరచిపోకు. ఆ మంచం ఎక్కడ దించారో తెలుసా? అలా నీ భారం, బరువు, అవమానం యేసుప్రభువు పాదసన్నిధిలో దించు. ఆయనే నీ బరువు తేలిక చేస్తాడు. కావున కుమారుడా! నీవు ధైర్యంగా ఉండు.

కుమారీ! ధైర్యంగా ఉండుమని ఒక స్త్రీతో చెప్పాడు. ఈమె ఒక దిక్కులేని స్త్రీ. ఎవరైనా రోగులను ప్రేమిస్తారా? ప్రభువు తప్ప. మీ ఇంట్లో మీ భర్త ఎంత ప్రేమగలవాడైనా నీవు ఒక నెలంతా మూల్గుతూ ఉండు. ఇంకా నీ భర్త నీమీద దయచూపుతూ ప్రేమతో ఉన్నాడంటే నీవు చాలా అదృష్టవంతురాలవు. నాలుగుసార్లు నడుం నొప్పి అంటే ఎప్పుడు చూసినా ఈమెకు నడుం నొప్పి, కాలునొప్పి, తలనొప్పి అని అంటాడు. పురుషులకు ఇష్టం ఉండదు స్త్రీలు ఎప్పుడూ రోగం రోగం అంటే. వారి స్త్రీలు ఎప్పుడూ చురుగ్గా ఉంటేనే పురుషులకు ఆనందం. మరి ఈ స్త్రీ పురుషుని ప్రేమ పొందలేదు. ఈమె 12 సంవత్సరాలుగా రోగంతో ఉంది. అది రక్తస్రావం. రక్తస్రావంగల ఆ స్త్రీకి ఏమి సుఖం? ఏమి సౌఖ్యం? రక్తమే ప్రాణము. ప్రాణమే 12 సంవత్సరాలుగా శరీరంనుండి పోతుంటే ఆమెకు ఏమైనా త్రాణ ఉంటుందా? దేహంలో ఏమైనా పుష్టి ఉంటుందా? ఎముకల గూడు మాత్రమే ఉండి ఉంటుంది. ఆమె యేసునుగూర్చిన మాట వినింది. యేసు ప్రభువు తనను స్వస్థపరచగలడని విశ్వసించింది. 12 సంవత్సరాలుగా ఎంతో మంది వైద్యులను ఆశ్రయించి ఎన్నో తిప్పలుపడింది. ఆమెకు స్వస్థత లభించకపోగా మరింత సంకటమునకు గురయ్యింది. ఉన్న ద్రవ్యమంతా ఖర్చు అయి చిల్లిగవ్వకూడా మిగలకుండా పేదరికము, అనారోగ్యత, మనుష్యుల నింద, కుటుంబంలో అసమాధానము అనుభవిస్తుంది. అందరూ చేయి విడిచిన వేళలో ఆమె ధైర్యం తెచ్చుకొని ప్రభువు సన్నిధికి వచ్చింది. నాయొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రము త్రోసివేయనని ప్రభువు చెప్పాడు. మనుష్యులందరు నిన్ను తృణీకరిస్తారు.

నీ బాధలో, రోగంలో ఏ వ్యక్తి దగ్గరికి వెళ్లినా 'నో' అంటారు. కాని దేవుని సన్నిధికి వచ్చినప్పుడు ఆయన రోగిని కనికరించి బాగుచేస్తాడు.

ఆమె తన బాధలో జనసమూహంలో పడి యేసుప్రభువు వద్దకు వచ్చింది. 12 సంవత్సరములుగా రక్తస్రావం అవుతున్న ఆమెకు ఏం శక్తి ఉంటుంది? నడవలేక ఉన్న ఆమె ధైర్యం తెచ్చుకొని లేచి వచ్చింది గాని ఆ జనసమూహంలో పడిపోతే త్రొక్కిసలాట జరిగితే ఇక ఆమె పని అయిపోతుంది. ఒక్కసారి ఆలోచించండి అలా జరిగితే ఆమె ఇక మిగిలి ఉంటుందా? కాని ఆమె యెదుటనుండి రావడానికి శక్తిలేక వెనకతట్టుగా మెల్లగా వచ్చి యేసుప్రభువు చెంగు మాత్రము ముట్టుకుంది. ప్రభువు వెంటనే ఎవరు నా చెంగు ముట్టారని అడుగుతాడు. దానికి శిష్యులు – అయ్యా, జనసమూహం మీమీద దొమ్మిగా పడుతుంటే ఎవరు నా చెంగు ముట్టుకున్నారని అడిగితే మేం ఎలా చెప్పగలం? అంటారు. అప్పుడు ప్రభువు – నిజమే, జనసమూహం నాపై పడి నన్ను ముట్టుకుంటున్నారు గాని ఎవరో వచ్చి విశ్వాసంతో ముట్టుకున్నారు అంటాడు. ప్రార్థనలు అందరూ చేస్తున్నారు కాని విశ్వాసంతో ప్రభువును తాకినవారి జీవితాల్లోకి ప్రభువుయొక్క ప్రభావము ప్రవహిస్తుంది. ప్రభావం ఆయనలోనుండి ఆ రోగిలోకి ప్రవేశించగానే ఆమె రక్తధార కట్టి ఆమె స్వస్థపరచబడింది. యేసు ప్రభువు ఈ ప్రశ్న అడగగానే ఆమె భయపడుతుంది. అందుకు ప్రభువు – కుమారీ! ధైర్యంగా ఉండు నీ విశ్వాసము నిన్ను బాగుపరచెను అంటాడు. ఈ రోజునుండి నీవు దేవునిమీద నీ విశ్వాసముంచు. దేనికీ భయపడవద్దని దేవుని సేవకురాలిగా ప్రకటిస్తున్నాను.

ఇక్కడ ఇద్దరు మనుష్యులు దేవుని సన్నిధికి వచ్చారు. పక్షవాయువు గలవాడు వచ్చి అభయవాక్కులు ఆశ్చర్యక్రియ పొందాడు. రక్తస్రావంగల స్త్రీ వచ్చి అభయవాక్కు, స్వస్థత పొందింది. కొందరు హామీ ఇస్తారు గాని చేతలు చేయరు. కాని ప్రభువు మాట ఇస్తాడు, చేతలు కూడా చేస్తాడు. కుమారుడా! కుమారీ! భయపడకు, ధైర్యంగా ఉండు అని మాట ఇచ్చాడు. క్రియకూడా చేశాడు. ధైర్యంగా ఉండు, ఏమీ భయపడకు అని అలాగే పంపివేశాడా? పక్షవాయువు గలవాడు లేచి నడిచాడు. రక్తస్రావంగల స్త్రీ బాగుపడింది.

**"యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట బహు ధైర్యము పుట్టించును అట్టివారి పిల్లలకు ఆశ్రయస్థానము కలదు."**

– సామెతలు 14:26

**"భయపడుటవలన మనుష్యులకు ఉరి వచ్చును యెహోవాయందు నమ్మిక యుంచువాడు సురక్షితముగా నుండును."**– సామెతలు 29:25

దేవునియందు భయభక్తులు కలిగి ఉంటే దేవుడు నీకు బహుధైర్యం అనుగ్రహిస్తాడు. అనవసరంగా భయపడుటవలన నీ గొంతుకు తాడు బిగువౌతుంది. సమస్యల్లో సతమతమై కలవరపడిపోయి దేవుని సన్నిధిలో జ్ఞానాన్ని పొందకుండా, ప్రార్థనచేత శక్తి పొందకుంటే నీ మెడకు ఉన్న ఉరి నిన్ను వత్తేస్తుంది. ఆఖరికి నీ ప్రాణం, ఆత్మను కోల్పోతావు. భయపడితే మనుష్యులకు ఉరి వస్తుంది. కాని యెహోవామీద నమ్మికయుంచితే నీవు సురక్షితముగా ఉంటావు. తల్లికోడి గ్రద్ద రాగానే క్కో...క్కో...క్కో... అంటుంది. అంతే ఎక్కడెక్కడో చెదరి ఉన్న పిల్లలు పరుగో పరుగుతీసి తల్లి రెక్కల క్రిందకు వచ్చేస్తాయి. మాట వింటే నీకు ఆశీర్వాదాలు వస్తాయి భద్రత కలుగుతుంది. కొన్నిసార్లు తల్లికోడి మాట పిల్లకోడి వినదు. గర్వం. ఆ... ఎప్పుడూ అలానే అరుస్తావులే. మా పని మేము, నీ పని నీవు చేసికో అంటాయి. కొన్నిసార్లు విశ్వాసులు కాపరి గద్దిస్తే... 'ఎప్పుడూ మా గూర్చియే చెబుతారు మా వెంబడే పడతారు' అంటారు. అయ్యో బిడ్డా! నీవే తప్పిపోతున్నావు. అందుకే వారు నీ వెంబడి పడుతున్నారు. అయితే పిలుపు వినకుండా చెదరిపోయినవారికి శ్రమ. గ్రద్ద వస్తుంది. నిన్ను కొట్టుకొని పోతుంది. కాని తల్లికోడి స్వరాన్ని విని తల్లి రెక్కల క్రిందకు వచ్చిన కోడిపిల్లలు గ్రద్ద వచ్చి చూచినప్పుడు కనబడవు. పెద్దదైన తల్లికోడి మాత్రమే కనబడుతుంది. పిల్లలన్నీ ఎంత ప్లాన్‌గా రెక్కల మధ్యనుండి ముక్క పొడుచుకొని గ్రద్దా! బై–బై! వచ్చావుగాని నీవు వట్టిచేతులతో వెళ్తావు. మేము మా తల్లి రెక్కల క్రింద సురక్షితంగా ఉన్నాము. నీవు మమ్మును ఏమీ చేయలేవని చెబుతాయి.

# క్రిస్మస్ మరియు నూతన సంవత్సర ఆరాధనలు

## క్రిస్మస్ ఆరాధన

**తేది 25-12-2016**

**ఉదయకాల ఆరాధన**

ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు
యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయంలో జరుగును.

**సాయంకాల ఆరాధనలు**

**ఇంగ్లీషు ఆరాధన :**
సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు
**తెలుగు ఆరాధన :**
సా॥ 6 గం॥ల నుండి రాత్రి 8:30 ని॥ల వరకు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్ లో జరుగును.

## వాచ్ నైట్ సర్వీస్

**తేది 31-12-2016**

రాత్రి 7 గం॥ల నుండి రాత్రి 12:30 ని॥ల వరకు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరుగును.

## నూతన సంవత్సర ఆరాధన

**తేది 01-01-2017**

**ఉదయకాల ఆరాధన**

ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు
యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయంలో జరుగును.

**సాయంకాల ఆరాధనలు**

**ఇంగ్లీషు ఆరాధన :**
సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు
**తెలుగు ఆరాధన :**
సా॥ 6 గం॥ల నుండి రాత్రి 8:30 ని॥ల వరకు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్ లో జరుగును.

**అందరికీ ఆహ్వానము**

# దేవుని వెయ్యి ఆదేశములు

ధారావాహిక

గత సంచిక తరువాయి...

## 108. "మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి."

- రోమా 6:13

నీకు దేవుడు అమర్చిన దేహం పాపము చేయుటకు కాదు. కొందరు 'పాపము చేస్తే ఎవరు చూస్తారులే! చక్కగా బైబిల్ పట్టుకొని ఆలయానికి వెళ్తే సరిపోదా!' అనుకుంటారు. భక్తిపరునిగా, భక్తిపరురాలిగా కనబడితే చాలు, గుండెలో ఉన్న పాపమును ఎవరు యెరుగుదురు అనుకుంటారు. కాని దేవుడు నీ పాపము లక్ష్యము చేస్తున్నాడు. కనుక నీ దేహాన్ని చాలా పరిశుద్ధంగా కాపాడుకోవాలి. కొరింథీ సంఘములో విగ్రహారాధన, వ్యభిచారము అనే రెండు పాపములు ఉన్నాయి. కావున పౌలు ఖచ్చితంగా వారికి వ్రాస్తున్నాడు.

**"అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు. జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతిపాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు. మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీసొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి."**

- 1 కొరింథీ 6:17-20.

దేహముతో దేవుని మహిమపరచినప్పుడు దేవుడు సంతోషిస్తాడు. దేవుడు నీకిచ్చిన అవయవములను దేవుని ఘనతకొరకు వాడాలి. దుర్నీతి సాధనాలుగా మార్చొద్దు. నీ దేహము పాపమునకు అప్పగించవద్దు. నీ చేతులతో నీవు ఒకరికి మేలు చెయ్యొచ్చు కీడు చెయ్యొచ్చు. నీవు కీడుచేయుట మాని మేలు చేయాలి. నీ శరీరములో ఉన్న ప్రతి అవయవము దేవుని మహిమపరచాలి. నీ కళ్లు, చెవులు, నోరు, చేతులు, కాళ్లు దేవుని మహిమ కొరకే ఉపయోగించాలి. దేవుడు నిన్ను నిర్మించాడు. తన ఆత్మ నీలో నివసిస్తుంది కనుక దేహంతో పాపం చెయ్యొద్దు, నోటితో కొండెములు, అబద్ధాలు చెప్పొద్దు. ఇతరులమీద నేరము, నిందలు మోపొద్దు. నోటితో దేవుని స్తుతించాలి. పాటలు పాడాలి. నీ పాదములు దేవుని సన్నిధికి నడవాలి. చేతులతో నీతి క్రియలు జరిగించాలి. నీ హృదయంలో యేసయ్య ఉండాలి. చెవులు దేవుని మాట వినాలి. కన్నులతో నిబంధన చేసికొని పాపపు ఇచ్ఛలనుండి విడిపించబడాలని దేవుని సారూప్యాన్ని చూడాలని నిశ్చయించుకోవాలి.

## 109. "మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి."

- రోమా 6:13

మీ అవయవములను నీతిసాధనములుగా మార్చుకోవాలి. నీతి కార్యాలు చేస్తూ దైవచిత్తము నెరవేర్చడము, పాపాన్ని తరిమేయడం మనకు సాధ్యమా? అంటే పరిశుద్ధాత్మశక్తి ద్వారా ఇది మనకు సాధ్యమే. మీరు ఆత్మపూర్ణులై ఉండాలి. నీవు పరిశుద్ధంగా బ్రతకడం, దేవుని చిత్తము నెరవేర్చడమే పరిశుద్ధాత్మను పొందుటకు గుర్తు. కొందరు పరిశుద్ధాత్మ పొందడమంటే భాషల్లో మాట్లాడటమే అనుకుంటారు. భాషలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. భాషలు మాట్లాడేవారిలో కొందరు చాలా చెడ్డ బూతులు మాట్లాడటమునుకూడ నేను విన్నాను. చాలా మంది భాషలు మాట్లాడి చాలా గర్విష్ఠులైపోతారు. నేను భాషల్లో మాట్లాడినను ప్రేమలేనివాడనైతే వ్యర్థుడను అని పౌలు భక్తుడు అంటున్నాడు. భాషల్లో మట్లాడేవారు దేవునితో మాట్లాడుతారు. పాపము నిన్ను ప్రేరేపిస్తే దాన్ని చేయకుండ పవిత్రమైన జీవితము జీవించినట్లయితే నీవు ఆత్మలో నింపబడినట్టే. ఎన్ని ఆటంకాలు, నిరుత్సాహాలు, శ్రమలు వచ్చినా, గందరగోళమైనా నేను దేవుని సేవిస్తానేది దైవబలము.

**"పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్ష్యులైయుందురని వారితో చెప్పెను."**

- అపో.కా. 1:8.

అత్మపూర్ణులము కానిచో సాతానుకు బానిసైపోతాము. ఏ పాపమునకు తావియ్యకుండా, అపవాదికి చోటియ్యకుండా ఉండాలంటే ఆత్మ నింపుదల కావాలి. ప్రార్థిస్తే నీ అవయవాలు దుర్నీతి సాధనాలుగాక నీతికి సాధనాలుగా మారుస్తాడు. అప్పుడు నీవు నీతిక్రియలు చేస్తావు. దైవచిత్తమును నెరవేరుస్తావు. పరిశుద్ధత నీకు అలంకారముగా ఉంటుంది. అప్పుడు నీవు అబద్ధాలు, చెడ్డమాటలు, కొండెములు పలుకలేవు. నీలో సోమరితనము, నిద్రమత్తు ఉండదు. దైవావేశము కలిగి ఉంటావు. నీతిమాటలు మాట్లాడుతావు. దైవకార్యాలయందు ఆసక్తి కలిగి ఉంటావు. అదే పరిశుద్ధాత్మకు చిహ్నము.

ఒక రోజున ఒక సహోదరుడు వచ్చి చాలా అల్లరి చేశాడు. పరిశుద్ధాత్మను ప్రదర్శిస్తున్నాడు. నేను ఇలాంటివన్ని చిన్ననాటి నుండే చూస్తున్నాను. నేను పెంతెకొస్తు కుటుంబములో పుట్టాను. ఇలాంటి వాటికొరకు దేవుని పాదాలు పట్టుకొని దేవుని జ్ఞానము అడిగాను. దేవుడు నాకు సత్యాలు బయలుపరచాడు. అదే బాటలో నేను తొణుకు, బెణుకు లేకుండ నిలబడుటకు దేవుడు సహాయము చేశాడు. మా నాన్నగారి కాలంలో మందిరంలో చాపలు పరిచేవారు. కొందరు ఆత్మతో నింపబడి చాపలన్నీ చింపేవారు. మళ్లీ కొనాల్సివచ్చేది. వెంద్రుకలు విరబోసు కునేవారు. కొంగు సరిగ్గా ఉన్నది లేనిది కూడా చూసికునేవారు కాదు. పల్టీలు కొట్టేవారు. కాని వారి జీవితంలో అంతా ఓటమే. జీవితంలో అనుసరణ లోపించింది. పరిశుద్ధాత్మతో నింపబడ్డామని వ్యభిచార పాపం, ఇతరుల సొమ్ము దొంగిలించడం, దురాశ, దుర్వ్యామోహాలలో ఉండ కూడదు. ఇట్టి హృదయాల్లో పరిశుద్ధాత్ముడు ఎలా వసిస్తాడు? అదంతా వట్టి నటన, వేషధారణ. వాటిని నమ్మకూడదు. ఆత్మలో ఆనందించాలి నీ జీవితము నీతికి సాధనమైపోవాలి.

## 110. "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి."

- రోమా 12:1

పూర్వకాలంలో కోడెలు, గొఱ్ఱెలు, పొట్టేళ్లను పాపానికి ప్రాయశ్చితంగా బలిపీఠంమీద బలిగా అర్పించేవారు. నూతన నిబంధనలో మీ శరీరములనే సజీవయాగంగా సమర్పించమనే ఈ ఆదేశము మనకు ఇవ్వబడింది. శరీరము దేవుని ఆలయము. మనము విలువపెట్టి కొనబడిన

వారము. మనమొక కొట్టుకు వెళ్తే అక్కడ ఒక్కో దానికి ఒక్కొక్క ధర ఉంటుంది. కాని ప్రతి విశ్వాసిది ఒకే విలువ. అదీ ఒకే క్వాలిటీ గలది. యేసు ప్రభువు అందర్నీ సమానంగా తన పరిశుద్ధ రక్తముతో కొనుక్కున్నాడు. ఈ విలువ దేవుడు మనకు చెల్లించాడు.

**"మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసినయెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు."**

– 1 కొరింథీ 3:16,17.

ఎవరూ ఈ ఆలయాన్ని పాడుచేయుటకు వీలులేదు. మద్యపాని మద్యము సేవించి దేవుని ఆలయాన్ని పాడుచేస్తున్నాడు. శరీరములోని ఆరోగ్యమంతా తరిగిపోతుంది. స్త్రీలోలుడు వ్యభిచార పాపము చేసేవాడు పాపము చేస్తున్న కొలది వాని రోగములు, వ్యాధులు పెరుగుతున్నాయి. సుఖవ్యాధులు తెచ్చుకొని చనిపోతున్నాడు. దేవుడు అమర్చిన ఆలయాన్ని పాడుచేసేవానిని నేను పాడుచేస్తానని దేవుడు రోషంగా చెబుతున్నాడు. కావున నీ దేహము పరిశుద్ధంగా, దేవునికి అనుకూలమైన సజీవయాగంగా ఉండాలి. ఇట్టి యాగము యుక్తమైనది.

**"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."** – రోమా 12:2 ఒక ఇంటిని రోజు రెండు, మూడుసార్లు ఊడుస్తారు. పదేపదే తుడుస్తారు, దులుపుతారు. కానీ శరీరము అనేది దేవుడుండే ఇల్లు. దేవుడు నివసించే ఆలయమైన నీ శరీరము ఎంతో పరిశుద్ధంగా ఉండాలి. ఏ పాపము దానిలో ప్రవేశించకుండ జాగ్రత్తపడాలి. పరిశుద్ధంగా ఉన్నప్పుడే దేవునికి అనుకూలమునైన సజీవయాగంగా నీ శరీరాన్ని సమర్పించినట్లవుతుంది. సినిమా చూడాలని ఆశ కలిగినా చూడకుండ ఉండడము అదొక బలితో సమానం. నీ ఆశలు, సొమ్ము, కోరికలు అన్నింటిని సజీవయాగంగా యాగము చేస్తున్నావు. నీవు అందచందంగా లోకరీతిగా ఉండొచ్చు కాని అలాగుండక నీ శరీరాన్ని బలిపీఠముపై పెడుతున్నావు. అదొక యాగంగా మారిపోతుంది. ఈ లోక మర్యాదను అనుసరించవద్దు. ఒక్కసారి టీవీ పెడితే అందులో ఎన్నో భయంకరమైన కార్యాలు చూస్తాము. పేదవారికి వస్త్రాలు కొనుగోలు చేయుటకు డబ్బులేదు. కొందరు ధనవంతులు ఉండికూడ సరియైన విధంగా వస్త్రధారణ చేసికోవడము లేదు. భయంకరమైన పాప ప్రపంచములో ఉన్నాము. కావున విశ్వాసులు దేవుని వాక్యము పట్టుకొని లోకమందున్న జ్యోతులవలె ప్రకాశించాలి.

నేను పేపరులో ఒక వార్త చూసి ఆశ్చర్యపోయాను. ఇంతకు మునుపు చెవులు, ముక్కుకు రింగులు పెట్టుకునేవారు. ఇప్పుడొక స్త్రీ ఏకంగా నాలుకకే బంగారు కమ్మి పెట్టుకుంది. పైగా 'ఈ రింగు వేసికున్నవారికి సంతోషం, సుఖం లేదు. తినాలన్నా, మాట్లాడాలన్నా వీలుకావడం లేదు. ఆ గాయం మానట్లేదు బాధ అని తన అనుభవముకూడా చెబుతుంది. ముఖమంతా వికారంగా ఉంది. నోరు తెరచే పెట్టుకుంది. ఏమి లాభము? దేవుని వాక్యము లేకుంటే బుద్ధి గడ్డి మేస్తుంది. పాపంవలన వచ్చు జీతము బాధే. పూర్వకాలంలో చల్లదనం కోసం అరచేతి నరాల కట్టుపై చిన్న గోరింటాకు ముద్దను పెట్టుకునేవారు. కొందరికి ఆ పిచ్చి ఎక్కువై డిజైన్స్ పెరిగి ఇప్పుడు ఒళ్ళంతా పాకిపోయింది. దేవుని వాక్యము లేకుంటే భ్రమల్లో పడిపోతారు. దేవుని వాక్యము నీ పాదములకు దీపంగా, నీ త్రోవకు వెలుగుగా ఉంటుంది. మీ శరీరంతో దేవుని ఘనపరచాలి. మహిమ పరచాలి. ఈ శరీరముమీద నీకు ఎటువంటి అధికారము లేదు. నీకొక యజమానుడున్నాడు. ఆయన నిన్ను విలువపెట్టి కొన్నాడు. నీవు నీ సొత్తు కావు గనుక పాపము చేయుటకు వీలులేదు. చూడగానే వీరు దేవుని బిడ్డలు' అనేటట్లు నీవు జీవించాలి. ఈ లోకమర్యాదను అనుసరించక ప్రత్యేకింపబడి పవిత్రమైన తలంపులు, క్రియలు, వస్త్రధారణ చేసికొని సజీవయాగముగా దేవునికి సమర్పించుకోవాలి. మీ ప్రథమ ఉద్దేశము, లక్ష్యము, దృష్టి శ్రేష్టమైన దేవుని వాక్యముమీదే ఉండాలి. దేహము దేవుని ఆలయము. దేవుడు అమర్చిన దేహము నీతిసాధనముగా ఉండాలి. ఇందు నిమిత్తమే దేవుడు నిన్ను తన రక్తము నిచ్చి సంపాదించుకున్నాడని గమనించాలి.

## 111. "క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము."

– 2 తిమోతి 2:3

మనము లోకమనే యుద్ధభూమిలో సాతానుతో, పాపముతో పోరాటములో ఉన్నాము. ఈ పోరాటంలో మంచి సైనికునివలె ఉండాలి. సైనికుడనగానే ఫుల్ యూనిఫామ్, ఖడ్గము, యుద్ధోపకరణములతో ఉన్న వ్యక్తి మనకు గుర్తుకు వస్తాడు. ఆ సైనికునికి ఎంతో తర్ఫీదు, శిక్షణ ఇచ్చి ఉంటే అప్పుడే అతడు యుద్ధభూమిలో గెలువగలడు. పౌలు **'సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించు'** అని తిమోతికి లేఖ రాస్తున్నాడు. సైనికుడు ఎప్పుడూ త్యాగము చేస్తాడు. మిలిటరీలో పనిచేసే వారంటే నాకెంతో సానుభూతి. వారు కుటుంబముతో కలిసి ఉండరు. భార్య, పిల్లలు ఎక్కడో ఉంటారు. వారు సుఖసంతోషాలు త్యాగము చేసి కేవలము దేశభద్రతకొరకే జీవిస్తారు. అలాగు విశ్వాసులు ఈ లోకరీతి సుఖబోగములకొరకు జీవించ కూడదు. క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునివలె జీవించాలి. మిలిటరీలో ఉండే సైనికులు యుద్ధము చేసి గెలిస్తే వారికి మాత్రమే కాదు, దేశము మొత్తము జయము తీసికొస్తారు. నీవు ఈ లోకంలో క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునిగా ఉంటే నీకు, నీ కుటుంబానికి, నీ దేశానికి, ప్రపంచానికే జయం తీసికొస్తావు. నీ లక్ష్యసాధనను నీవు కోల్పోవద్దు.

సైనికుడు ఎంత గొప్పవాడైతే దేహంలో అన్ని గాయాలుంటాయి. అంతగా యుద్ధము చేసినవాడినే మంచి సైనికుడు అంటారు. అలెగ్జాండర్ చక్రవర్తి సైనికులను పరీక్షించుటకు వారియొద్దకు వెళ్లి వారి ఫైల్స్ తీసి ఒక్కొక్కర్ని ప్రశ్నిస్తున్నాడట. అందులో 'అలెగ్జాండర్' అనే పేరున్న ఒక ఫైలు కనబడగానే అతనెవరో అని తెలిసికొనగోరి పిలువగా ఆ సైనికుడు హాజరయ్యాడట. కాని అతను వీరకార్యాలు చేసినట్టుగాని, దేహానికి ఏవైనా గాయమైనట్టుగాని ఆ రికార్డులో కనుగొనలేదట. అప్పుడు ఆ చక్రవర్తి సైనికునితో 'మొదట నీ పేరైనా మార్చుకో! లేదా నీ వృత్తి అయినా మార్చుకో! నా పేరు పెట్టుకున్నావంటే నీవు మంచి సైనికునివలె పోరాడాలి' అని చెప్పాడట. అదే విధంగా దేవుని పేరు పెట్టబడిన మనము మంచి సైనికునివలె రక్తము కారునంతగా పాపముతో, సాతానుతో పోరాడి గెలవాలి. సిలువ లేకుంటే కిరీటము ఉండదు. గాయము లేకుంటే పోరాటంలో జయం రావడం అసాధ్యము. నీ మనస్సుకు, శరీరానికి గాయాలైతే, క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునివలె పోరాడితే దేవుడు నీకు జయమునిస్తాడు. శ్రమను అనుభవించుటకుకూడ నీవు సిద్ధంగా ఉండాలి. భయమేమిలేదు. వీరయోధునిలా క్రీస్తులో ముందుకు వెళ్లాలి.

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. శాలిని కిరణ్‌కుమార్:** నాకు 2012వ సంవత్సరంలో వివాహమైంది. నా భర్త కిరణ్‌కుమార్ యు.పి.ఎఫ్.లో వాలంటీర్‌గా ఉండి ఆత్మీయంగాను, అనేక రీతులుగాను ఆశీర్వదింపబడ్డాడు. మాకు సంవత్సరంవరకు సంతానము కలుగలేదు. నాకు పి.సి.ఒ.డి. (గర్భసంచిలో నీటి బుడగలు) ఉంది. పిల్లలు పుట్టరని డాక్టర్స్ చెప్పారు. అమ్మగారు **'40 రోజుల సిలువధ్యానములు'**కు రమ్మన్నారు. నూనెరాచి ప్రార్థించారు. సిలువ ధ్యానాల సమయంలోనే దేవుడు నా గర్భము తెరిచాడు. అయితే డాక్టర్ శిశువు గుండెలో రంధ్రము ఉందన్నారు. వాచ్‌నైట్ సర్వీస్‌లో అమ్మగారు మమ్మును ధైర్యపరచి **'నీవు వెళ్ళు, నీకు ఏమీ కాదు'** అని చెప్పి, ప్రార్థించి పంపారు. దేవుడు చక్కని కుమారుని (సమర్పణ్) అనుగ్రహించాడు. నేను గర్భము దాల్చినప్పటినుండి ఎన్నో శోధనలు కలిగాయి. ప్రతీసారి దేవుడు కాపాడుతూ వచ్చాడు. ప్రతి విషయంలో అమ్మగారు ఎంతో ప్రార్థించారు. ఆర్థిక విషయంలో, బిడ్డల విషయంలో దేవుడు మాకెంతో సహాయము చేశాడు. దేవుడు మరల గర్భము తెరిచి కాపాడి మరియొక కుమారుని అనుగ్రహించాడు. అమ్మగారు 2.10.16న మా చిన్నకుమారునికి మోహన్ మ్యాథ్యూ అని నామకరణం చేశారు. దేవునికి స్తోత్రము! అమ్మగారికి వందనములు.

**2. జె. రేవంత్, నల్లకుంట:** నేను బి.టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. 2016 సెప్టెంబర్‌లో నేను ప్లేస్‌మెంట్‌కి వెళ్లాలి. అయితే నేను 3వ సంవత్సరము రెండవ సెమిస్టర్‌లో ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయ్యాను. అన్ని సబ్జెక్ట్స్‌లో ఉత్తీర్ణత లేకుంటే ప్లేస్‌మెంట్స్‌కి వెళ్లటానికి అర్హత ఉండదు. ఈ విషయంలో నాకు ఉద్యోగం రాదని నేను చాలా క్రుంగిపోయాను. నా పరిస్థితిని గమనించిన మా అమ్మ – జాయ్ చెరియన్ అమ్మగారితో ప్రార్థన చేయించుకుంటే నీకు తప్పక జాబ్ వస్తుందని ధైర్యపరచి అమ్మగారితో ప్రార్థన చేయించుటకు నన్ను మందిరానికి తీసుకువచ్చారు. అమ్మగారు ప్రార్థన చేసి నీకు తప్పక జాబ్ వస్తుందని చెప్పారు. అప్పటివరకు ఎంతో నిరాశగా ఉన్న నేను దైవజనురాలితో ప్రార్థన చేయించుకున్న వెంటనే గొప్ప ధైర్యంతో నింపబడ్డాను. దేవుడు అమ్మగారి ప్రార్థన ఆలకించి నా మార్గము సరాళము చేశాడు. ఆ తర్వాత రోజే మా కాలేజీవాళ్లు అన్ని కంపెనీల ఇంటర్వ్యూకి హాజరవుటకు నాకు అర్హత ఉందని మెసేజ్ పంపారు. రెండు రోజుల తర్వాత కాలేజివాళ్లు 'సారీ' మీకు కేవలం ఒక్క కంపెనీ ఇంటర్వ్యూకి వెళ్లటానికి మాత్రమే అర్హత ఉంది' అని మెసేజ్ పంపారు. అలాగే దేవుడు నాకు ఇచ్చిన ఒక్క అవకాశంగా భావించి నేను ఇంటర్వ్యూకి వెళ్లాను. జాబ్ వస్తే మొదటిజీతం, దశమ భాగం దేవునికి ఇస్తానని ఒప్పుకున్నాను. 15 రోజుల తర్వాత రిజల్ట్స్ చెబుతామన్నారు. ఇంటర్వ్యూలో నేను సెలెక్ట్ అయ్యాను. **"యెహోవా ఉత్తమమైనదానిని అనుగ్రహించును"** – కీర్తన 85:12 ప్రకారం దేవుడు నాకు Accenture అనే మంచి కంపెనీలో జాబ్ వచ్చులాగున కృప చూపాడు. మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా ఇవ్వగల శక్తిమంతుడైన దేవునికి కోటానుకోట్ల స్తోత్రములు చెల్లిస్తున్నాను. అమ్మగారి ప్రార్థనలద్వారా మా కుటుంబము ఎంతగానో ఆశీర్వదింప బడింది. అందునుబట్టి అమ్మగారికి నా కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

**3. గీత, రాంనగర్ గుండు:** నాకు మొదట బాబు పుట్టాడు. తర్వాత 21.09.2016న ఆపరేషన్ జరిగి పాప జన్మించింది. వారం రోజులు హాస్పిటల్‌లోనే ఉన్నాము. నేను గర్భముతో ఉన్న సమయంలో అమ్మగారు చాలా ప్రార్థించారు. అయితే హాస్పిటల్‌నుండి వచ్చాక రెండు వారాలు నడవలేక, వాష్‌రూంకి వెళ్లలేక, కళ్లు తెరవలేక ఉన్నాను. ఒక రోజు భోజనం చేసి మధ్యాహ్నం 3 గంటలకు పండుకొని ఉదయం లేచాను. మా అమ్మ చెప్పేవరకు నాకీ విషయం తెలియదు. బి.పి. మొత్తం డౌన్ అయ్యింది. పల్స్ డౌన్ అయ్యింది. అంబులెన్స్‌లో తీసికెళ్లారు. వారు నన్ను లేపడానికి ప్రయత్నిస్తే ఆటంకం చేశానట. పాపకు పాలులేవు. నేను పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ మెంటల్‌గా చేస్తుంటే సౌమ్య హాస్పిటల్‌కు తీసుకెళ్తే మేము చూడము, ఇది సీరియస్ కేస్ అని పంపించి వేశారు. తర్వాత నాకు డెలివరి అయిన కోఠి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వాళ్లు కూడ మేము చూడము. ఇది సీరియస్ కేస్. మెంటల్‌గా ఉంది తీసికెళ్లమన్నారు. మా వాళ్లు రిక్వెస్ట్ చేస్తే ఒక సెలైన్ ఎక్కించారు. నేను కోలుకోకుంటే గాంధీ హాస్పిటల్‌కి తీసికెళ్లమన్నారు. గాంధీ హాస్పిటల్‌లో 'ఈమెకు మెంటల్ వచ్చింది. మెంటల్ అమ్మాయిని తెచ్చారు' అని అన్నారు. వారు ఏమి చేస్తున్నా లాగేసి పడేస్తున్నానట. ట్రీట్‌మెంట్ చేయనివ్వకుండా తిడుతున్నానట. గాంధీ హాస్పిటల్‌లో సెలైన్ పెట్టారు. మా అమ్మ ఆ రాత్రి ఏడ్చి ప్రార్థించారు. దేవుడు గొప్పకార్యం చేశాడు. ఆ సెలైన్ ఎక్కాక బి.పి. సాధారణ స్థితికి వచ్చింది. ప్రాణాప్రాయ స్థితిలో దేవుడు నన్ను లేవనెత్తాడు. చావుకు దగ్గరగా వెళ్లిన నన్ను దేవుడు బాగుచేసి తనకు దగ్గరగా చేసికున్నాడు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**4. శశికళజయరాజ్, మౌలాలి:** మా మూడవ కుమారుడు ఫిలిప్ 2.9.16న భయంకరమైన యాక్సిడెంట్‌కు గురి అయ్యాడు. ఆటోలో వెళ్తున్నప్పుడు ఆటో అతను స్పీడ్‌గా తీసికెళ్లి యాక్సిడెంట్ చేశాడు. ఆటో మొత్తం మా కుమారునిపై పడింది. రెండు కాళ్లు ఫ్రాక్చర్ అయినవి. సాధారణంగా రాత్రి 11.30 లేదా 12.30 గంటలకు ఇంటికి వస్తాడు. ఆ రోజు తెల్లవారుజాము 5 గంటలకు ఇంటికి వచ్చాడు. కేర్ హాస్పిటల్, గాంధీ హాస్పిటల్స్‌కు వెళ్లి కట్లు కట్టుకొని వచ్చాడు. స్నేహితులు తీసికొని వచ్చారు. ఏమైందో అర్థంకాలేదు. 6 గంటలకు గాంధీ హాస్పిటల్‌కి రమ్మన్నారట. నేను వారిని గాంధీ హాస్పిటల్‌కి పంపి ఒక్కదాన్నే ఇంట్లో ప్రార్థిస్తున్నాను. ఇలాంటి పరిస్థితి నేను ఎప్పుడూ ఎదుర్కోలేదు. ఆ స్థితిలో నాకు డా॥ హ్యారీ (మా బంధువు) గుర్తుకు వచ్చాడు. నేను వైజాగ్‌కు కాల్ చేశాను. అతను వెంటనే సన్‌షైన్ హాస్పిటల్‌కు తీసుకురా అన్నాడు. అక్కడ వైద్యం చాలా ఖరీదు అని ఆలోచిస్తుంటే సరే మీకు దగ్గర్లో ఉన్న పొలోమీ హాస్పిటల్‌కి తీసికొని రండి, అక్కడ నా స్నేహితుడు ఉన్నాడు, నేనూ అక్కడికి వస్తానని చెప్పాడు. మేము అక్కడికి తీసికెళ్లాము. అతను మంచి ఆర్థోపెడిక్ డాక్టర్. ఎక్సెలెంట్ డాక్టర్ టీం సెప్టెంబర్ 2016న ఆపరేషన్ చేశారు. రెండు కాళ్లకు మడిమ దగ్గర మేజర్ ఆపరేషన్ జరిగింది. 2 రోజుల తర్వాత ఇంటికి తెచ్చాం. అమ్మగారు, సంఘం అందరూ ప్రార్థించారు. అమ్మగారు మెసేజిలు పెడుతూ యోగక్షేమాలడుగుతూ ప్రార్థిస్తూ ధైర్యపరుస్తున్నారు. అతనికి థెరపీ చేయించాం. అతని బాధ చూస్తూ తల్లిదండ్రులముగా తట్టుకోలేకపోయాం. 11.11.2016న ఉపవాస

ప్రార్థనలో ప్రార్థించి హాస్పిటల్‌కు తీసికెళ్లాము. డాక్టర్‌గారు కట్లువిప్పి, ఎక్స్‌రే తీసి 'ఎక్సలెంట్, ఎముకలు చాలా బాగా అతుక్కున్నాయి' అని చెప్పారు. మందులు కూడా అంత ఎక్కువగా వాడలేదు. కేవలం ప్రార్థనవల్ల దేవుడు గొప్ప స్వస్థతనిచ్చాడు. 1997 నుండి యు.పి.ఎఫ్.కు వస్తూ అనేక మేలులు, అద్భుత కార్యములను చూశాము. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**5. రజని, రాంనగర్:** మాకు బేగంపేట్‌లో కొంత స్థలము ఉంది. దాని విషయమై అమ్మగారు, సంఘం ప్రార్థించారు. అయితే 2016 నవంబర్ మొదటివారంలో ఒకతను ఆ స్థలం కొనడానికి వచ్చాడు. కోటి 80 లక్షలకు కొంటానన్నాడు. మా వారు రెండు కోట్లు చెప్పాడు. అయితే వారు దానికి ఒప్పుకొని అడ్వాన్స్‌కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. కాని దేవుడు అద్భుతంగా మమ్మును తప్పించాడు. ఎందుకంటే ఆ రాత్రే పెద్ద నోట్లు మారినవి. రూ.500, 1000 రద్దయినవి. దేవుడు మాకు ఎటువంటి నష్టము కలుగకుండా కాపాడాడు. మేము మా స్థలం అమ్మలేదు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**6. అజయ్‌కుమార్:** నేను ఉద్యోగంకొరకు వేరే దేశాలకు వెళ్లే ఆలోచనల్లో ఉన్నాను. అయితే నెలక్రితం (6.11.16 తేదీకి) నాకు గొంతు ఎడమవైపు గడ్డ అయ్యింది. ఒక శుక్రవారం బ్యాంక్ పనిపై వెళ్తు డాక్టర్‌కి చూపిద్దామని ఈ.ఎన్.టి. స్పెషలిస్ట్‌కు చూపిస్తే అల్ట్రాసౌండ్ పరీక్ష చేసి లంప్ (కణితి) అని చెప్పారు. నాకు ఆందోళన ఎక్కువైంది. గ్లాండ్ స్వెల్లింగ్ కాదు, లంప్ గనుక నీడిల్ బయాప్సీ చేయాలని చెప్పి బయాప్సీ పరీక్ష కొరకు లాబ్స్‌కు పంపారు. 24 గంటల్లో దాని రిజల్ట్స్ వస్తాయి. 24 గంటల్లో ఆ రిజల్ట్స్ పాజిటివ్ వస్తే నా ప్లాన్స్ అన్నీ మారిపోతాయి. వెంటనే అమ్మగారికి ఫోన్‌చేశాను. అమ్మగారు ప్రార్థించి ఏమీకాదని చెప్పి ధైర్యపరచారు. ఫలితాల్లో 'కేవలం లంప్ మాత్రమే, క్యాన్సర్ కాదు' అని వచ్చింది. దేవునికి స్తోత్రములు! ప్రార్థించిన అమ్మగారికి నా వందనములు.

**7. మనీషా:** 13.09.2016న మంగళవారము మా నాన్నకు కళ్లు తిరుగుతూ వాంతులు అవుతున్నాయి. అతను షుగర్ పేషంట్. ఆ రోజంతా అలాగే ఇబ్బందిపడ్డాడు. హాస్పిటల్‌కు వెళ్దామంటే రాలేదు. మా బంధువులు వచ్చి హాస్పిటల్‌కు తీసికెళ్లినప్పుడు వారు చూసి అడ్మిట్ చేసికున్నారు. ఇది నార్మల్ ఏమీ కాదు. న్యూరాలజీ డిపార్ట్‌మెంట్‌కు తీసికెళ్లమన్నారు. చాలా సీరియస్ అయ్యింది. ఆ రోజు మా అమ్మ ఉదయకాల ప్రార్థనకు వచ్చి ప్రార్థన చేశారు. డాక్టర్స్ స్పాండిలైటిస్ ప్రారంభ దశలో ఉందని ట్రీట్‌మెంట్ చేసి డిశ్చార్జ్ చేశారు. దేవుడు అపాయం కొట్టివేసి స్వస్థత నిచ్చి సజీవుల లెక్కలో ఉంచాడు.

మరియు నేను బి.టెక్ చదివాను. మేము 2005వ సంవత్సరము నుండి యు.పి.ఎఫ్.కి వస్తూ ఎన్నో మేలులు పొందాము. చదువు విషయములో, కుటుంబము విషయములో అనేక ఆశీర్వాదములు పొందాము. మాకు ఫిబ్రవరి 2016లో విప్రో కంపెనీ ప్లేస్‌మెంట్స్ జరిగినవి. వారు మూడు రౌండ్స్ టెస్ట్ కండక్ట్ చేశారు. నేను హాజరయ్యాను. వారు తర్వాత కాల్ చేస్తానన్నారు. కాని ఏ కాల్, ఎస్.ఎం.ఎస్. రాలేదు. అప్పుడు నేను అమ్మగారితో ప్రార్థన చేయించుకున్నాను. సంఘములో కూడా నాకొరకు ప్రార్థించారు. దేవుడు ద్వారము తెరిచాడు. 21.10.2016 శుక్రవారం కంపెనీనుండి కాల్ వచ్చింది. శనివారం రమ్మన్నారు. ఉపవాస ప్రార్థనలో అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాను. అమ్మగారు ప్రార్థించి ఒక వాగ్దానము ఇచ్చారు. విప్రో, గచ్చిబౌలిలో కంప్లీట్ 4 రౌండ్స్‌లో సక్సెస్ అగుటకు ప్రభువు కృప చూపాడు. దేవుడు నన్ను జాబ్‌కు సెలెక్ట్ అయ్యేలా చేశాడు. శ్రేష్ఠమైన ఉద్యోగం ఇచ్చిన దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**8. శోభ, బాలాజీనగర్:** మేము ఒక సహోదరునిద్వారా యు.పి.ఎఫ్.కు వచ్చాము. అమ్మగారి వాక్యంవలన దేవునియందు విశ్వాసము ఉంచాము. ఇక్కడకు వచ్చాక స్థలం కొనుక్కొనుటకు, ఇల్లు కట్టుకొనుటకు దేవుడు కృపచూపాడు. మాకు వివాహమై 10 సంవత్సరాలైంది. కాని సంతానము కలుగలేదు. నేను అమ్మగారిని కలిసిన ప్రతిసారి అమ్మగారు నా కడుపుపై చెయ్యిపెట్టి సంతానం కొరకు ప్రార్థించేవారు. ప్రేయర్ రిక్వెస్ట్ కార్డ్‌లో ప్రార్థన విన్నపము వ్రాసేవారిమి. 2016వ సంవత్సరంలో దేవుడు నన్ను దర్శించి నా గర్భము తెరిచాడు. ఇప్పుడు నేను 7 నెలల గర్భిణిని. దేవుడు చేసిన ఈ మహాద్భుత కార్యమునకై దేవునికి స్తోత్రములు! ప్రార్థించిన అమ్మగారికి మా వందనములు.

**9. మహేష్, కరీంనగర్:** నేను అవివాహితునిగా ఉన్నప్పుడు మొదట యు.పి.ఎఫ్. ఆలయానికి వచ్చాను. తర్వాత దేవుడు నాకు కుటుంబము కలుగజేసిన తర్వాత నాకు హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు ఇద్దరం కలిసి యు.పి.ఎఫ్. ఆరాధనలో పాలుపొందాము. నా భార్య పేరు అరుణ. మాకు వివాహమైన 3 సంవత్సరాలవరకు సంతానం కలుగలేదు. నేను హాస్పిటల్‌పై నమ్మికయుంచి తిరుగుతున్నాను. నా భార్య జి.ఎన్. గార్డెన్‌లో దేవుని నామములు వ్రాయడంద్వారా అద్భుతాలు జరిగినవనే సాక్ష్యాలు విని దేవునియందు విశ్వసించి **'దేవుని నామములు'** వ్రాస్తూ దేవునియందు నమ్మిక యుంచింది. తర్వాత ఇద్దరం నామములు వ్రాశాము. అలా దేవుని నామములు వ్రాయడం ప్రారంభించగానే నా భార్య గర్భము దాల్చింది. సంఘములోకూడా ప్రార్థన విన్నపము తెలియజేసినప్పుడు వారు క్రమంగా ప్రార్థిస్తారు. వారు దేవా! ఫలానా కార్యం వారి జీవితాల్లో చేయండని ఒక చిన్న ప్రార్థన చేస్తారు గాని ఆ కోరిక (కార్యం) నెరవేరినప్పుడు చెప్పలేని ఆనందం కలుగుతుంది. తర్వాత నాకు మరల కరీంనగర్ ట్రాన్స్‌ఫర్ అయ్యింది. దేవుడు మొదట పాపను తర్వాత బాబును బహుమానంగా అనుగ్రహించాడు. దేవుడు మమ్మును ఈ సంఘంలో నలుగురినిగా చేసి దేవుని మహిమ పరచుటకు ఇచ్చిన ఈ అవకాశాన్నిబట్టి దేవుని స్తుతిస్తూ అమ్మగారికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

**10. స్వాతి, రామకృష్ణపురం:** మేము 10 సంవత్సరాలుగా యు.పి.ఎఫ్.కు వస్తూ ఆత్మీయంగా ఎంతగానో బలపడ్డాము. నా వివాహంకొరకు ప్రార్థించినప్పుడు సంఘ సభ్యులతో అమ్మగారి చేతుల మీదుగా వివాహం ఎంతో ఘనంగా జరిగింది. వివాహానంతరం అమ్మగారు మా గర్భఫలంకొరకు ప్రార్థించారు. దేవుడు వెంటనే నా గర్భము తెరిచాడు. అమ్మగారు ప్రార్థిస్తే ఏదీ జరగకుండా ఉండదు. 9 నెలలుకూడా ఆరోగ్యరీత్యా నాకు ఏ సమస్యరాలేదు. నా డెలివరీకొరకు మా వాళ్లు ఎంతో భయపడ్డారు. అమ్మగారు ప్రార్థించి అల్పాహారం పెట్టారు. మరుసటివారంకల్లా నాకు నార్మల్ డెలివరీ అయి అందమైన ఆరోగ్యకరమైన కుమార్తె జన్మించింది. 30.11.2016న అమ్మగారు మా పాపకు 'ఎస్తేర్ జాయ్‌నా' అని నామకరణం చేశారు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**11. హెప్సీబా, మీర్‌పేట:** దేవుడు మా జీవితంలో ఎన్నో మేలులు చేశాడు. ప్రతి దినం ఒక అద్భుతం. సంతానం నిమిత్తము మేము ఎంతగానో బాధపడ్డాము. నేను థైరాయిడ్ సమస్యతో ఎంతో బాధపడ్డాను. మాకు తెలిసిన డాక్టర్స్ అందరిని సంప్రదించాము. మెడిటేషన్ చేస్తూ మందులు వాడమన్నారు. అయినా లాభం లేకపోయింది. మేము ప్రతినెల యు.పి.ఎఫ్. ఆలయానికి వచ్చి ప్రభువుకు ప్రార్థించి వెళ్లేవారము. ఒకసారి అమ్మగారితో ప్రార్థన చేయించుకున్నాము. మరోసారి అమ్మగారిని కలిసినప్పుడు ప్రార్థించి విశ్వాసంలో స్థిరంగా ఉండండి, దేవుడు తప్పక సంతానం అనుగ్రహిస్తాడని చెప్పి ధైర్యపరచారు. అమ్మగారు చెప్పినట్టే మేము బెంగుళూరులో ఉన్నప్పుడు నేను కన్సీవ్ అయ్యాను. దేవుడు మాకు చక్కని పాపను అనుగ్రహించాడు. అమ్మగారు ధైర్యపరచి ప్రార్థించారు. ఆ విశ్వాసంతోనే మేము ముందుకు వెళ్లాము. గర్భఫలంతో మమ్మును ఆశీర్వదించిన దేవునికి స్తోత్రములు! మా కొరకు ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**12. శ్రీసాయి, వరంగల్:** నేను ఆగస్టు 2015లో గవర్నమెంట్ జాబ్‌కు అప్లై చేశాను. అమ్మగారితో నా జాబ్ విషయమై ప్రార్థన చేయించుకున్నాను. డిసెంబర్ 2015లో నాకు జాబ్ వచ్చింది. తెలంగాణలో ఒకే పోస్టు ఉంది. దేవుని కృపనుబట్టి ఆ పోస్ట్ నాకు వచ్చింది. మొదట సంగారెడ్డి, మెదక్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఇప్పుడు వరంగల్ ఎం.జి.ఎం.లో వచ్చింది. జీతము రూ. 25,000/-లు. అద్భుతముగా గవర్నమెంట్ ఉద్యోగం ఇచ్చిన దేవునికి స్తోత్రములు! ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**13. పుష్పవతి, వారసిగూడ:** నేను గత 6 నెలలుగా రక్తహీనతతో బాధపడుతున్నాను. మరియు డాక్టర్స్ థైరాయిడ్ ఉండవచ్చు పరీక్షించాలని చెప్పారు. నేను టెస్ట్స్ చేయించుకున్నాను. అమ్మగారు నా తలపై చెయ్యిపెట్టి ప్రార్థించారు. అప్పుడే నా శారీరక రుగ్మత తొలగిపోయిందని విశ్వసించాను. ఇంతకు ముందు 2, 3 నెలలుగా ఉన్న నడుము నొప్పి అమ్మగారు ప్రార్థించిన వెంటనే తొలగిపోయి స్వస్థత కలిగింది. తర్వాత థైరాయిడ్ టెస్ట్ రిపోర్ట్స్ వచ్చినవి. దేవుని కృపనుబట్టి రిపోర్ట్స్ నార్మల్‌గా వచ్చినవి. సంఘములోకూడ ప్రార్థన విన్నపము ఇచ్చాను. నేను ఇంత త్వరగా కోలుకుంటానని కోలేదు. అమ్మగారు, సంఘ ప్రార్థనవల్ల శీఘ్ర స్వస్థతనిచ్చిన దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**14. శివమ్మ, చిక్కడపల్లి:** నేను 4 సంవత్సరాలుగా యు.పి.ఎఫ్.కు వస్తున్నాను. అంతకుమందు అలర్జీతో బాధపడుతూ అమ్మగారి ప్రార్థనద్వారా స్వస్థత పొందాను. నాకు గర్భసంచిలో గడ్డ వచ్చింది. రోజూ ఉదయం 7 గంటలకు మందిరానికి వచ్చి మొఖ్ఖపెట్టుకున్నాను. డాక్టర్స్ 3 బాటిల్స్ రక్తం ఎక్కించాలన్నారు. నేను రక్తం ఎక్కించుకోను. ఆపరేషన్ సక్సెస్ కావాలి. నన్ను మందిరంలో సాక్షిగా నిలబెట్టు అని ప్రార్థించుకున్నాను. అమ్మగారు ప్రార్థించి దిగులు పడకు, దేవుడు ఆపరేషన్ సక్సెస్‌ఫుల్ చేస్తాడు అని ధైర్యం చెప్పారు. తర్వాతకూడా మరల అమ్మగారితో ప్రార్థన చేయించుకొని వెళ్లినప్పుడు రక్తం ఎక్కించాల్సిన అవసరం లేదని ఆపరేషన్ చేశారు. దేవుడు బాగుచేశాడు. నన్ను క్రమంగా గుడికి నడిపిస్తున్నాడు. జీవముగల గొప్ప దేవుడు నాకు అద్భుత స్వస్థత నిచ్చాడు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**15. ఇ. పద్మ:** మా కుమార్తె కాపురం ఎంతో దయనీయంగా ఉండేది. అత్తగారు, భర్త 10 సంవత్సరాలుగా ఎంతో బాధించారు. నేను అమ్మగారి వద్దకు వచ్చి మా అమ్మాయి ఫోటో తెచ్చి ప్రార్థన చేయించుకున్నాను. ఇంట్లో జరిగిన గొడవవలన మా అమ్మాయి కంటికి గాయం అయ్యింది. అమ్మగారితో మరల ప్రార్థన చేయించాను. దేవుడు గొప్ప కార్యం చేశాడు. అల్లుడు వచ్చి తప్పు ఒప్పుకొని మా కుమార్తెను తీసికెళ్లి ఆమెను ప్రేమగా చూసికుంటున్నాడు. మరియు మా పెద్ద కుమారుడు 2 సార్లు బండిపై నుండి పడిపోయాడు. దేవుడు ఏ అపాయం కలుగకుండ కాపాడాడు. ఇక్కడికి వచ్చినప్పటినుండి మేము, మా బిడ్డలు క్షేమంగా ఉంటున్నాము. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**16. రజని:** నాకు వివాహమై 5 సంవత్సరములు అవుతుంది. సంతానము లేదు. ఒక సహోదరివలన దేవుని నామముల పుస్తకము తీసికొని చదువుతున్నాను. దానివలన దేవుడు నన్ను మరణంనుండి విడిపించాడు. నేను నిన్ను విమోచించెదను, మృత్యువునుండి విడిపించెదను అనే వాగ్దానము ద్వారా బలపడ్డాను. అమ్మగారు వ్రాసిన దేవుని వెయ్యి నామముల పుస్తకము చదువుటవలన రక్షణలోకి వచ్చాను. దేవుని కృపనుబట్టి సంతానముకూడ కలిగింది. దేవుడు నాకు చక్కని పాపను అనుగ్రహించాడు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**17. హవీలా, విద్యానగర్:** మాకు ఇద్దరు అమ్మాయిలు. అయితే నాకు శరీరరీత్యా ఏదో బలహీనత కలిగి నా ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. మా అమ్మకు అలాగే అయి చనిపోయింది. ఆ బలహీనత ఎంతకూ తగ్గడం లేదు. ఎన్నో స్థలాలు దర్శించాము. ఎన్నో ట్రీట్‌మెంట్స్ తీసికున్నాము. కాని ఫలితము శూన్యము. ఇక 2 నెలల్లో నేను చనిపోతాననే ఒక అవగాహనకు వచ్చి పిల్లలెలా అని ఆలోచిస్తూ బాధపడుతున్నాను. ఆ సమయంలో నేను ఓ సహోదరి దగ్గరికి వెళ్లినట్టు దర్శనం కలిగింది. అది యు.పి.ఎఫ్. ప్రేయర్‌సెల్. నా భర్త ప్రోత్సాహంతో అక్కడికి వెళ్లాను. దేవుడు అక్కడి ప్రార్థనలవలన నన్ను దర్శించి నా బలహీనతనుండి విడిపించి సంపూర్ణ స్వస్థత అనుగ్రహించాడు. నా ద్వారా కుటుంబమంతా రక్షణలోకి వచ్చింది. తర్వాత యు.పి.ఎఫ్.కు వస్తూ బలపడ్డాను. అమ్మగారి ప్రార్థనవలన తీవ్రమైన మోకాళ్ల నొప్పినుండి స్వస్థత పొందాను. మరియు 2016 నవంబర్‌లో స్కూల్‌కి వెళ్లిన మా పెద్ద పాప చెప్పకుండా స్నేహితులతో వెళ్లిపోయింది. యు.పి.ఎఫ్. మందిరంలో ప్రార్థన చేయుటవలన 2 గంటలకు ఫోన్ చేసి కడుపునొప్పి కారణంగా బయటకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పింది. క్షేమ స్థితినిచ్చిన దేవునికి స్తోత్రములు! మేము దేవుని తెలిసికోకముందు మా స్థితి అంతగా బాగోలేదు. అప్పుడు తెచ్చుకున్నది అప్పుడు తినడానికే అయిపోయేది. కాని ఇప్పుడు ప్రభువు కృపనుబట్టి 10 లక్షల రూపాయలతో ఇక్కడ ఒక ప్లాట్, 6 లక్షల రూపాయలతో సంగారెడ్డిలో ఒక ఫ్లాట్ కొన్నాము. మరియు నా భర్త బాగా త్రాగేవాడు. అప్పుడప్పుడు మందిరానికి వచ్చేవాడు. దేవుని దగ్గరికి వస్తూకూడా త్రాగితే దేవుడు వదిలేస్తాడని నేను చెప్పినప్పుడు అతడు త్రాగుడు పూర్తిగా మాని గుడికి వస్తున్నాడు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**18. రమేష్, మహబుబ్‌నగర్:** దేవుడు మమ్మును ఎంతగానో ఆశీర్వదించాడు. నా భార్య గర్భము తెరచాడు. ఆమె కడుపులో కవలపిల్లలు ఉన్నారు. నవమాసములు కాపాడాడు. 30-11-2016 బుధవారము నేను యు.పి.ఎఫ్. సంపూర్ణ రాత్రి ప్రార్థనలో పాల్గొని నా భార్య డెలివరీ కొరకు అమ్మగారితో ప్రార్థన చేయించుకొని వెళ్లాను. నా భార్యకూడా సేవకురాండ్ర సహవాసానికి వచ్చేది. దేవుడు మమ్మును కనికరించి అమ్మగారి ప్రార్థన విని నా భార్యకు నార్మల్ డెలివరీ అనుగ్రహించాడు.

1 డిసెంబర్ 2016 న పాప, బాబును బహుమానంగా అనుగ్రహించాడు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**19. మీన కుమారి**: నా కుమార్తెకు ఇద్దరు బాబులు. 3వ కాన్పులో ఆమె కడుపులో కవల పిల్లలు ఉన్నారు. దేవుడు నవమాసములు వారిని కాపాడాడు. డెలివరికి ముందు నేను నా కుమార్తెను యు.పి.ఎఫ్.కు తీసికొని వచ్చి అమ్మగారితో ప్రార్థన చేయించాను. దేవుడు అమ్మగారి ప్రార్థన ఆలకించి నా కుమార్తెకు క్షేమకరమైన ప్రసవంద్వారా ఇద్దరు బాబులను అనుగ్రహించాడు. తల్లీబిడ్డలకు క్షేమస్థితి, మంచి ఆరోగ్యం ఇచ్చాడు. ఇప్పుడామె నలుగురు కుమారులకు తల్లి అయ్యింది. నలుగురు మనుమలతో నన్ను ఆశీర్వదించిన దేవునికి స్తోత్రములు! మా కొరకు ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**20. శాంతి, నల్లకుంట**: నా కుమార్తె గ్లాడిస్ కొరకు అమ్మగారు, సంఘము ఎంతో భారంగా ప్రార్థించారు. తల్లుల సహవాసంద్వారా నేను ఎంతో ధైర్యము పొందాను. దేవుడు నా కుమార్తె జీవితంలో గొప్ప అద్భుతము చేశాడు. ఆమె ప్రభువు కృపనుబట్టి పాపను కన్నది. డెలివరి సమయంలో నా కుమార్తెకు బి.పి. ఎక్కువై ఎంతో బాధ పడింది. నాకు 'దేవుని నామములు' చదివి దేవుని స్తుతించుట ద్వారా సమాధానము లభించింది. ఆమె ఆపరేషన్ థియేటర్‌కు వెళ్లే ముందు నేను 'దేవుని వెయ్యి నామములు' పూర్తిగా చదివి ధ్యానించాను. ఆపరేషన్ విజయవంతమై ఆరోగ్యకరమైన అందమైన పాప జన్మించింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**21. కల్పన, మాసబ్ ట్యాంక్**: నేను బి.ఎస్.ఎన్.ఎల్. హైదరాబాద్ నందు సబ్ డివిజినల్ ఇంజినీర్ గా పని చేస్తున్నాను. నా బాల్యమునుండి నేను దేవునియందు విశ్వాసముంచాను. దేవుడు నాకు ఎన్నో మేళ్లు చేశాడు. అయినను నా జీవితములో, మా కుటుంబ సభ్యుల జీవితాల్లో ఎన్నో సమస్యలు తలెత్తాయి. చేయగలిగినవన్నీ మానవప్రయత్నాలు చేసినప్పటికీ ఆ సమస్యలు తీర్చుట మా చేతిలోలేదుగనుక మేమెంతో వేదనకు గురి అయ్యేవారిమి. ఆ సమయంలో (గత 4 నెలలుగా) నేను మెట్రో మరియు కల్వరి టి.వి. ఛానెళ్లలో అమ్మగారి ప్రసంగాలు (జీవపు మాటలు) చూడడం మొదలు పెట్టాను. అప్పటినుండి నా జీవితం ఎంతగానో మారిపోయింది. నేనెంతో మనశ్శాంతి, నెమ్మది, ధైర్యాన్ని పొందాను. అమ్మగారు రచించిన పుస్తకాలు చదివాక నేను పూర్తిగా మారిపోయాను. ఆ పుస్తకాల్లో అమ్మగారు అందరికి అర్థమయ్యే రీతిలో నిజజీవితానికి దగ్గరగా ఉండే ఉదాహరణలతో ఎంతో చక్కగా వివరించారు. ముఖ్యంగా 'అమ్మమాటలు' అనే పుస్తకం ప్రతి స్త్రీ తప్పక చదివి ఆచరించవలసిన పుస్తకం. అది చదివితే మన జీవితాల్లో చింత, బాధకు ఇక స్థానం ఉండదు. ఆ పుస్తకంద్వారా మా ఇంట్లోకూడా అందరం దేవునిలో బలపడ్డాము. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంటున్నాము. దేవునికి మహిమ చెల్లిస్తున్నాము. మీరు అమ్మగారి ప్రసంగాలు టి.వి. ద్వారా విని, అమ్మగారి పుస్తకాలు చదివి నిజమైన క్రైస్తవ జీవితం జీవిస్తూ ప్రభువు మేళ్లను పొందుతూ ప్రభువు రాకడకు సిద్ధపడాలని మనసారా ఆశిస్తున్నారు. మా కొరకు ప్రార్థించి మమ్మును బలపరచిన అమ్మగారికి వందనములు.

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ *(UPF)*

## ప్రత్యేక ప్రార్థన కూడికలు

**తేదీలు : 13,14,15 (గురు, శుక్ర, శని) జనవరి 2017**

**సమయం : ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు,**
**ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు,**
**సా॥ 6 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు.**

**స్థలము : యు.పి.ఎఫ్.,** రాంనగర్ ఆలయంలో

**అందరికీ ఆహ్వానము**

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ☞ ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో
- ☞ ప్రతి ఆదివారము **"ఇంగ్లీషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ - 500 044.
- ☞ ప్రతి ఆదివారము "సండే స్కూల్" ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ☞ ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ☞ ప్రతి సోమవారము "మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్" సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి సోమవారము **"తల్లి - కుమార్తెల సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ☞ ప్రతి మంగళవారము "దేవుని వెయ్యి నామములు" ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ☞ ప్రతి మంగళ, బుధవారములలో "బైబిల్ కాలేజి తరగతులు" సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి గురువారము "ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము" సాయంత్రం 6.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ☞ ప్రతి శనివారము "వృద్ధుల సహవాసము" మ॥ 2.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు. **"యౌవన పురుషుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ☞ ప్రతి నెల మొదటి శనివారము "సేవకురాండ్ర సదస్సు" ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.**యు.పి.ఎఫ్. రాంనగర్‌లో**
- ☞ ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారము మూడు రోజుల **"ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు, ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు, సా॥ 6 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో జరుగును.
- ☞ ప్రతి నెల ఆఖరి బుధవారము "సంపూర్ణ రాత్రి ప్రార్థన" రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.
- ☞ అవసరతల చొప్పున గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు ప్రార్థనలు జరుపబడును.

# పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జీ అదనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

| | |
|---|---|
| దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.) | వెల రూ. 30/- |
| మీ హృదయము కలవరపడనియ్యకుడి (వి.సి.డి.) | వెల రూ. 30/- |
| నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.) | వెల రూ. 30/- |
| నూతన సంవత్సర తీర్మానములు (వి.సి.డి.) | వెల రూ. 30/- |
| క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.) | వెల రూ. 30/- |
| కాపరి లక్షణములు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3) | వెల రూ. 40/- |
| దేవుడు కోరునది (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| ఆశీర్వాదమునకు రహస్యము విధేయత (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| దేవుని వెయ్యి నామములు (MP3) | వెల రూ. 40/- |
| నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| నూతన సంవత్సరము - దిద్దుబాటు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| జ్ఞానవంతురాలు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| విశ్వాసురాలైన తల్లి (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| సిలువ ధ్యాన కీర్తనలు (MP3) | వెల రూ. 40/- |
| దేవుని యొద్దనుండి ఒక మాట (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| క్రొత్త మనస్సు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| క్రైస్తవ కుటుంబము (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| స్త్రీలు - పరిశుద్ధత, పరిశుభ్రత (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.) | వెల రూ. 40/- |
| ఆయన సమస్తమును మనకు అనుగ్రహించును (సి.డి.) | వెల రూ. 40/- |
| స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.) | వెల రూ. 50/- |
| ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. (డి.వి.డి.) | వెల రూ. 50/- |
| హృదయపరీక్ష (MP3) | వెల రూ. 60/- |
| సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.) | వెల రూ. 100/- |
| సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.) | వెల రూ. 100/- |

**ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :**

| | |
|---|---|
| "దేవుని వెయ్యి నామములు" - Vol - I<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి నామములు" - Vol - II<br>101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి నామములు" - Vol - III<br>201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి నామములు" - Vol - IV<br>301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి నామములు" - Vol - V<br>401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి నామములు" - Vol - VI<br>501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి నామములు" - Vol - VII<br>601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి నామములు" - Vol - VIII<br>701-800 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 100/- |
| "హృదయ పరీక్ష" 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | వెల రూ. 150/- |
| "అద్భుత కార్యములు" - Vol - I | వెల రూ. 100/- |
| "అద్భుత కార్యములు" - Vol - II | వెల రూ. 100/- |
| "విశ్వాసి యాత్ర కీర్తనలు" (1000 పాటలు) | వెల రూ. 120/- |
| "దైవిక స్వస్థత" పుస్తకము (తెలుగు) | వెల రూ. 10/- |
| "నన్ను మలిచిన నా దేవుడు"జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | వెల రూ.10/- |
| "పక్షిరాజు" పుస్తకము (తెలుగు) | వెల రూ. 10/- |
| "రహస్య పాపములు" పుస్తకము (తెలుగు) | వెల రూ. 10/- |
| "అమ్మ మాటలు" పుస్తకము (తెలుగు) | వెల రూ. 10/- |
| "మండుచున్న కాగడ" పుస్తకము (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | వెల రూ. 10/- |
| "వెయ్యి నామములు" పుస్తకము (ఇంగ్లీషు, తెలుగు&హిందీ) | వెల రూ. 10/- |
| "వెయ్యి వాగ్దానములు" పుస్తకము (ఇంగ్లీషు మరియు తెలుగు) | వెల రూ. 10/- |
| "వెయ్యి ఆదేశములు" పుస్తకము (ఇంగ్లీషు మరియు తెలుగు) | వెల రూ. 10/- |
| "నూతర సంవత్సర క్యాలెండరు" (ఇంగ్లీషు మరియు తెలుగు) | వెల రూ. 50/- |

"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." - యోహాను 14:14

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు

# సంపూర్ణ రాత్రి ప్రార్థన

**అందరికీ ఆహ్వానము**

**తేది : 28 డిసెంబరు 2016 (బుధవారం)**

**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

RNI. No. APTEL 2007/24270



**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిఫ్**

**UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)**

# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు:____________________

Address
చిరునామా :____________________

____________________

____________________PIN : | | | | | | |

Your Church Name
మీ సంఘము పేరు :____________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

Date : ............................................ Signature

ప్రార్థించండి! **ప్రకటన** పాల్గొనండి!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్-20.**

**Ph : 040-27624030, 27624031**

**ప్రతి ఆదివారము**

**ఉదయకాల ఆరాధన**

ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు

స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో

మరియు

**సాయంకాల ఆరాధనలు**

**ఇంగ్లీష్ : సా॥ 4 గం॥ల నుండి సా॥ గం॥ 6 గ॥ల వరకు**

**తెలుగు: సా॥ 6 గం॥ల నుండి రాత్రి గం॥ 8-30 ని॥ల వరకు**

స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

# "జీవపు మాటలు"

**కల్వరి** ఛానెల్‌లో

ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు

**రక్షణ** ఛానెల్‌లో

ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు

**సి.టి.ఎన్.** ఛానెల్‌లో

ప్రతి రోజు ఉ॥ 6.30 ని॥లకు

**గాస్పెల్** ఛానెల్‌లో

ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు

**ఆరాధన** ఛానెల్‌లో

ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు

**మెట్రో** ఛానెల్‌లో (హాత్‌వే నెం. 19)

ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు మరియు

ప్రతి సోమవారము ఉ॥ 7.00 గం॥లకు

**శుభవార్త** ఛానెల్‌లో

ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
– జాయ్ చెరియన్

మా చిరునామా :

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్-20.**

**ఫోన్ : 040-27624030, 27624031**

***VISIT US AT :***

***Email : joycherian@hotmail.com,***

**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship, # 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn, Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**

Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862